వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
శనివారం 26 నవంబర్ 2022

ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : ఆర్‌జెడీ

కడప ఎడ్యుకేషన్, నవంబరు 25, ప్రభాతవార్త:

ప్రతి ఉపాధ్యాయుడు ప్రతి విద్యార్థిపైనా ప్రత్యేక శ్రద్ధ వహించి వారి సర్వతో ముఖాభివృద్ధికి కృషి చేయాలని పాఠశాల ప్రాంతీయ సంచాలకులు జోన్-4 ఎంవీ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం కడప నగరంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లర్నింగ్ ఇంప్లిమెంట్ ప్రోగ్రాం (ఎల్ఐపీ) ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన బేస్‌లైన్ పరీక్ష ఆధారంగా విద్యార్థులతో సామర్థ్యాలను మరింత మెరుగు పరచాలని 6, 7, 8 తరగతులు బోధిస్తున్న ఉపాధ్యాకులకు ఎల్ఐపీ ప్రోగ్రాం నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. భాగంగా ఈ ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ శిక్షణ పొందిన అంశాలను తరగతి గదిలో అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం రీసోర్స్ పర్సన్‌లు స్వర్ణలత, సూర్య ప్రకాష్‌లు ఎల్ఐపీ శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కడప మండల విద్యాశాఖాధికారి పాలెం నారాయణ, చెన్నూరు మండల విద్యాశాఖాధికారి షర్మిల రాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై బాదుడే బాదుడు

టిడిపి ఇన్‌చార్జి పుట్టా సుధాకర్ యాదవ్

చాపాడు, నవంబర్ 25 ప్రభాతవార్త :

ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలలో భాగంగా శుక్రవారం మైదుకూరు టిడిపి ఇన్చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో ఖాదరపల్లి గ్రామంలో బాదుడే బాదుడు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలకు వైకాపా ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు అన్నవరం సుధాకర్ రెడ్డి. తెలుగుదేశం పార్లమెంటరీ అధికార ప్రతినిధి. పి .ా మునిశేఖర్ రెడ్డి. పి ఓ పల్లి రవిశంకర్ రెడ్డి. తప్పెట హరిబాబు. పలువురు టిడిపి నాయకులు ప్రజా పతినిధులు పాల్గొన్నారు.

రహదారుల భద్రతతో.. ప్రాణ భద్రత

రహదారుల భద్రత కోసం... అధికారులు సమన్వయంతో పనిచేయాలి

జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశంలో కలెక్టర్ విజయరామరాజు

కడప, నవంబర్ 25 ప్రభాతవార్త :

రహదారుల భద్రతతో.. ఎన్నో ప్రాణాలను కాపాడిన వారమవుతామని రహదారుల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న పటిష్టమైన చర్యలను విధిగా అమలు చేయాలని కలెక్టర్ విజయ్ రామరాజు సంబందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్‌లో కలెక్టర్ విజయ్ రామరాజు అధ్యక్షతన జిల్లా రహదారుల భద్రతా సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ఈ సవేశంలో కమిటీ చైర్మన్, కలెక్టర్‌తోపాటు కడప నగరపాలక కమిషనర్ జి.ఎస్.ఎస్. ప్రవీణ్ చంద్, శిక్షణా కలెక్టర్ రాహుల్ మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అత్యధిక శాతం ప్రజలు రోడ్డు ప్రమాదాల కారణంగానే ప్రాణాలు కోల్పోవడం జరుగుతోందన్నారు. ప్రాణం విలువ ఎంతనో.. ఒక వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబం పరిస్థితి ఎలా ఉంటుందో గ్రహించగలం. అలాంటి సందర్భాలను గుర్తెరిగి రహదారులపై ప్రాణ భద్రత ఎంత ముఖ్యమో సమాజానికి హెచ్చరికలు చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్, రవాణా, ఇంజనీరింగ్, ఆరోగ్య శాఖల అధికారులు ఐరాడ్ ద్వారా ప్రతీ రోడ్ ప్రమాదానికి గల కారణాలను, ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన ముందు జాగ్రత్త చర్యలు విధిగా నివేదికను ఇవ్వాలని ఆదేశించారు. నగర రహదార్లుల్లో ఎక్కడా కూడా అతివేగంతో వాహనాలు నడపడం, రోడ్లపై బైకుల విన్యాసాలు చేయడం వంటి సందర్భాలు కనిపించకూడదన్నారు. ఈ విషయంలో రహదారుల భద్రతా సమన్వయ కమిటీ అధికారులు కఠినంగా వ్యవహరించాలన్నారు. అతివేగంగా బైకులు నడిపే కుర్రాళ్ళపై పోలీసు శాఖ కఠినంగా వ్యవహరించాలన్నారు. ఖచ్చితం అనుకున్న ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులను చేపట్టాలని.. నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమీషనర్లు క్రమం తప్పకుండా.. పాఠశాలలు, కళాశాలల్లో రహదారుల భద్రతపై పిపిటి ప్రెజెంటేషన్ ద్వారా విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. స్కూల్ జోన్లలో రహదారుల భద్రత, ట్రాఫిక్ రూల్స్ తెలిపే గుర్తులను ఏర్పాటు చేయాలన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరుగుతున్న నేపథ్యంలో.. రవాణా శాఖ, అనుబంధ శాఖల అధికారులు రహదారుల భద్రతపై ప్యాత్యేక దృష్టి సారించి.. వాహన ప్రమాదాలను అరికట్టే దిశగా భద్రత చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా వున్న ప్రాంతాల్లో బ్యారికెడ్, స్టాపర్స్, ప్రమాద సంకేత సూచికలను పొందుపరచాలని పోలీస్ మరియు ఇంజనీరింగ్ అధికారులని ఆదేశించారు. ఇంజనీరింగ్ శాఖల వారీగా వారి సంభందిత రహదారులపై గత నెలలో జరిగిన ప్రమాదాలను విశ్లేషించి, వాటి నివారణకు తీసుకోవలసిన చర్యలను వివరించారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయాల్లో 108 వాహన సేవలు సకాలంలో అందేలా సంబందిత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బస్సులు, ఇతర వాహనాలలో అధిక లోడుతో సరుకు, ఇతర సామగ్రి రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిందిగా రవాణ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈవో సుధాకర్ రెడ్డి, కమిటీ మెంబర్ కన్వీనర్, డిప్యూటీ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ మీరా ప్రసాద్, ఆర్టిఓ సుశీల, కడప డిఎస్పీ వెంకట శివారెడ్డి, డి.ఎం.హెచ్.ఓ డా. నాగరాజు, డి.సి.హెచ్.ఎస్, రిమ్స్ సూపరింటెండెంట్, ఆర్ అండ్ బి, విద్యుత్ శాఖల ఎస్.ఈ లు, నేషనల్ హై వేస్ అధికారులు, రోడ్ సేఫ్టీ డి.ఎస్.పి, ఇరాడ్ జిల్లా కోఆర్డినేటర్ సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రాహ్మణపల్లెలో తెలుగుదేశం నేత

అనుమానాస్పద స్థితిలో మృతి

నుదిటిపై బలమైన గాయం - హత్యేనంటున్న మృతుడు తల్లి

కోర్టులోనే బెలియిచ్చారు - వైకాపా నేతపై ఆరోపణలు

అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన శవన సురేష్‌నాయుడు, మృతదేహం వద్ద విలపిస్తున్న మృతుడి తల్లి, కుటుంబ సభ్యులు, సురేష్‌నాయుడు ఫొటో (ఇన్‌సెట్‌లో వాడగలరు)

రాజంపేట అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త

రాజంపేట మండలం బ్రాహ్మణపల్లె తెలుగుదేశంపార్టీ బూత్‌కమిటి కన్వీనర్ శవన సురేష్‌నాయుడు(40) అనేవ్యక్తి అనుమానాస్పద స్థితిలో ఇంటిలోనే శవమై తేలాడు. సురేష్ నుదిటిపై బలమైన గాయమైంది. పెదాలపై కూడ గాయాలయ్యాయి. తమ కుమారున్ని వైకాపా నేతలే హత్య చేసి ఇంటిలో పడవేశారని మృతుడు తల్లి దేవమ్మ ఆరోపించారు. వివరాల్లోకి వెళితే బ్రాహ్మణపల్లెకు చెందిన శవన సురేష్ నాయుడు తెలుగుదేశంపార్టీలో క్రీయాశీలకంగా పని చేస్తున్నారు. బూత్‌కమిటి కన్వీనర్‌గా కూడ వ్యవహరిస్తున్నారు. సురేష్ అమ్మమ్మకు బ్రాహ్మణపల్లె పొలాల్లో 6 ఎకరాల వ్యవసాయ భూమి ఉంది. ఈ భూమిని తమకే అమ్మాలని వైకాపా నేత ముఖ్యనేత సోదరుడు పలుమార్లు వీరిని కోరినట్లు తెలిసింది. ఈ పొలం పక్కనే ఆ నేత వ్యవసాయ భూమి కొనుగోలు చేసి ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ భూమి ఆన్‌లైన్ కాలేదు. గత కొన్నేళ్లుగా ఆన్‌లైన్ కాకుండా ఇబ్బందులు పెడుతున్నట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో మృతుని తల్లి పేరుతో రాజంపేట రెవెన్యూ అధికారులు ఆన్‌లైన్ చేశారు. ఈ మేరకు ఈ స్థలాన్ని ఓ తెలుగుదేశం నేతకే విక్రయించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు తెలుగుదేశం నేత రిజిస్ట్రర్ కూడ చేసుకొన్నారు. దీంతో మృతునిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఈనేపథ్యంలో గురువారం మృతుని తల్లి దేవమ్మ బంధువుల ఇంటికి వెళ్లిపోయింది. శుక్రవారం ఉదయం పెళ్లి పత్రికలు బంధువులు తీసుకొని సురేష్ ఇంటికి వెళ్లారు. ఎవరూ కనిపించకపోవడంతో పిలిచారు. ఈ సందర్భంగా ఇంటి ఆవరణంలోనే ఉన్న కొళాయి గుంతలో రక్తపు నీరు కనిపించింది. వెంటనే వారు కేకలు వేయడంతో చుట్టుపక్కలవారు వచ్చారు. కొళాయి గుంతలో సురేష్‌నాయుడు శవమై కనిపించాడు. సుమారు 6 అడుగులు పొడవు ఉన్న సురేష్‌నాయుడు 4 అడుగుల లోతు ఉన్న గుంతలో పడే అవకాశమే లేదు. మృతుడు నుదిటిపై బలమైన గాయం ఉంది. కుమారుడు మరణించిన విషయాన్ని తెలుసుకొన్న తల్లి హుటాహుటిన ఇంటికి చేరుకొంది. సురేష్ మృతదేహంపై పడి బోరున విలపించింది. ఆమెను ఓదార్చడం ఎవరివల్ల కావడంలేదు. తమ భూమిని ఆన్‌లైన్ చేయకుండా గత కొన్నేళ్లుగా ఇబ్బందులు పెట్టారని, కోర్టులో కేసు వేయించారని, కోర్టులోనే తమ భూమి అమ్మాలని బెదిరించారని చెప్పింది. వైకాపా నేత అనిల్‌రెడ్డిపై అనుమానం ఉందని ఆరోపించారు. ఈ విషయం తెలుసుకొన్న వెంటనే రాజంఎట రూరల్ సిఐ పుల్లయ్య, ఎస్ఐ భత్సవత్సలం సంఘటన స్థలానికి చేరుకొని కుటుంబ సభ్యులను విచారించారు. మృతుని తల్లి దేవమ్మ తన కుమారుడిని ఇంటికి సమీపంలోని పొలాల్లో చంపి సంపులో వేశారని పేర్కొంది. మృతదేహాన్ని పోలీసులు పోస్టుమార్టంకు తరలించారు. సురేష్ మృతిపై అనుమానాస్పద కేసుగా నమోదు చేసినట్లు సిఐ పుల్లయ్య తెలిపారు.

మహిళల పట్ల లింగ వివక్షతను రూపుమాపాలి

జె.సి. సాయికాంత్ వర్మ

కడప, నవంబర్ 25 ప్రభాతవార్త :

మహిళల పట్ల లింగ వివక్షతను రూపుమా పాలని జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డిఆర్డీఏ సమావేశ మందిరంలో 'లింగ వివక్షతకు ఇక ముగింపు' అనే అంశంపై డిఆర్డీఏ ఆధ్వ ర్యంలో జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ అధ్యక్షతన అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ మాట్లాడుతూ లింగ సమానత్వం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయలన్నారు. విద్యార్థి దశ నుండి స్కూల్ లలో లింగ వివక్షత పట్ల అవగాహన కల్పించే కార్యక్రమాలలో బాలబాలికలందరినీ భాగస్వాములు చేయాలన్నారు.వన్ స్టాప్ సెంటరు, మహిళా పోలీసులు, సచివాలయాల ద్వారా వ్యవస్థల ద్వారా జిల్లా వ్యాప్తంగా లింగ సమానత్వం పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా స్థాయిలోని గ్రామసంఘాలు, మండల సమాఖ్యలు,వెలుగు గ్రూపులలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పై అవగాహన సదస్సులు నిర్వహించి వారిలో ధైర్యం నింపాలన్నారు . అలాగే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు, స్వయం సహాయక సంఘాలు, పౌర సమాజ సంస్థలు తమ వంతు బాధ్యతగా పనిచేసి సమాజం లో అందరూ సామానులే అనే మార్పు తీసుకురావడానికి కృషి చేయాలన్నారు. మహిళలందరిలో భయం, వివక్షత, హింస లేకుండా గౌరవప్రదమైన జీవితానికి జీవించడానికి మనమందరం సహకారం అందించాలన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, విద్యా శాఖ ,మెప్మా, పంచాయితీ రాజ్ శాఖలు సమన్వయం తో పని చేసి లింగ సమానత్వం పై వివిధ కార్యక్రమాలు చేపట్టి లింగ వివక్షతను తగ్గించాలన్నారు. అమ్మాయిలపై అత్యాచారాలను అరికట్టడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఆడపిల్లలనే వివక్ష వద్దని ప్రతి ఇంటి నుండే ప్రారంభం కావాలని కోరారు. మహిళలు బాలికలకు వారి హక్కులు పొందడంలో అన్ని విధాల సమాజమంతా మద్దతు ఇవ్వాలని కోరారు.మహిళల పట్ల గౌరవంగాను, మర్యాదగాను మెలగాలని చిన్నతనం నుండే పిల్లలకు తల్లిదండ్రులు నేర్పించాలన్నారు. మహిళలు చట్టపరమైన రక్షణలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిఆర్డీఏ పీడీ పెద్ది రాజు మాట్లాడుతూ...సమాజంలో మహిళలు వివక్షతకు గురికాకుండా వారి గౌరవ మర్యాదలు కాపాడాలన్నారు. మహిళా సాధికార కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలన్నారు. మహిళలు పనిచేసే కార్యాలయాలలో, బహిరంగ ప్రదేశాలలో ఎలాంటి వివక్షత గురికాకుండా మనమందరం బాధ్యతతో మెలగాలని అన్నారు. మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించి,వారి అభివృద్ధి కి తోడ్పాటు అందించాలని కోరారు.అనంతరం "నూతన చైతన్యంతో ముందడుగు" " కొత్త తరం కొత్త ఆలోచన విధానం మనతోనే మొదలవుతుంది" ఇక గళం విప్పుదాం అనే గోడ ప్రతులను జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెప్మా పీడీ రామ్మోహన్ రెడ్డి, డిపిఓ ప్రభాకర్ రెడ్డి,పోలీసు అధికారులు, స్వయం సహాయక సంఘాలు సభ్యులు, మహిళా పోలీసులు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

బోయనపల్లెలో నిషేదిత భూముల అక్రమ రిజిస్ట్రేషన్‌లు రద్దు

జిల్లా కలెక్టర్ గిరీషా ఆదేశాలు

అక్రమ రిజిస్ట్రేషన్ల వ్యవహారంలో మరికొందరిపై కేసులు?

కలెక్టర్ ఆదేశాలతో రిజిస్ట్రేషన్‌లు రద్దు చేసిన భూమి ఇదే

రాజంపేట అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త

రాజంపేట మండలం బోయనపల్లెలో నిషేదిత భూములను అక్రమంగా చేసిన రిజిస్ట్రేషన్‌లను రద్దు చేసి అన్నమయ్య జిల్లా కలెక్టర్ గిరీషా ఉత్తర్వులు జారీ చేశారు. కలెక్టర్ ఆదేశాల మేరకు రాజంపేట తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డి శుక్రవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి రిజిస్ట్రేషన్ల రద్దు ప్రక్రియను పూర్తి చేశారు. వివరాల్లోకి వెళితే 'వార్త' దినపత్రికలో ఈనెల 15న 'బోయనపల్లెలో రూ.4 కోట్ల విలువైన ప్రభుత్వ భూమి కబ్జా' శీర్షికన వార్త ప్రచురించడం జరిగింది. కలెక్టర్ ఆదేశాలు ఖాతరు చేయకుండా నిషేదిత భూములను రిజిస్ట్రేషన్ చేశారని వార్త ప్రచురించడం తెలిసిందే. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. మన్నూరు రెవెన్యూ గ్రామంలోని సర్వేనంబరు 55ను ఈ అక్రమ రిజిస్ట్రేషన్లను చేశారు. రస్తా పొరంబోకు భూమిని 19.02.2020లో రాజంపేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో తోడ్కర్ తులసీబాయ్ పేరుతో ఒక డాక్యుమెంట్, ఒంటిమిట్ట శ్రీనివాసులు, శవన రవిశంకర్, రాజా బాలాజి పేర్లతో 836, 838 డాక్యుమెంట్‌లను రిజిస్ట్రేషన్ చేశారు. వెంటనే వీరు నందలూరు సుబ్బారెడ్డి, కొత్తపల్లె చంద్ర సుభాష్, ఆలం చెంగమ్మ, రాజావెంకటసాయి, బాలరాజు నరసింహరాజు, నాగినేని వెంకటేశ్‌ప్రసాద్‌లకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నంబరు 122/2021 1318, 1319, 1320, 1321, 1322, 1323, 1324 నంబర్లతో రిజిస్ట్రేషన్ చేశారు. సర్వేనంబరు 55/2బి సృష్ ్టంచి ఆ నంబర్లను సబ్‌డివిజన్ చేసి సర్వేనంబరు 55/2లో 5 సెంట్లు, 55/4లో 15 సెంట్లు, 55/5లో 15 సెంట్లు, 55/6లో 15 సెంట్లు, 55/7లో 16 సెంట్లు మొత్తం 66 సెంట్లు ప్రభుత్వ భూమిని అక్రమంగా రిజిస్ట్రేషన్ చేశారు. దీనిపై కలెక్టర్ విచారణకు ఆదేశించారు. ఈ ఆదేశాల మేరకు ఆర్‌డిఒ కోదండరామిరెడ్డి తహశిల్దారు ఎంవి సుబ్రమణ్యంరెడ్డిని విచారణకు ఆదేశించారు. ఈ మేరకు ఆర్‌డిఒ ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంపై కలెక్టర్‌కు నివేదిక పంపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ గిరీషా 55/2బిలో నిషేదిత భూములను రిజిస్ట్రేషన్ చేసిన డాక్యుమెంట్లను పంపించాలని ఆదేశించారు. ఈ మేరకు రిజిస్ట్రేషన్‌లు రద్దు అయ్యాయి. ఈ నేపథ్యంలో ఈ అక్రమ రిజిస్ట్రేషన్ వ్యవహారంలో మరలా క్రిమినల్ కేసులు నమోదు అయ్యే అవకాశం లేకపోలేదు.

వ్యవసాయ అధికారులు రైతులు అధిక దిగుబడులు సాధించే దిశగా కృషి చేయాలి

పంట నమోదు చేసుకున్న రైతులందరికి రసీదులు అందజేయాలి

జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి

రాయచోటి.నవంబర్ 25 ప్రభాతవార్త

రైతులు వ్యవసాయ రంగంలో అధిక దిగుబడులు సాధించే దిశగా వ్యవసాయ, వ్యవసాయ అనుబంద శాఖల అధికారులు రైతులకు నూతన ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించాలని జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి అధికారులకు సూచించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్‌రేట్‌లోని స్పందన హాల్‌లో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమీక్ష సమావేశం జిల్లా అగ్రికల్చర్ అడ్వైజరి బోర్డ్ పంజం సుకుమార్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ పంజం సుకుమార్ రెడ్డి మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో ఖరీఫ్ 2022 సంవత్సరానికి సంబందించి పంట నమోదు వివరాలు 100 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. పంట నమోదు చేసుకున్న రైతులందరికి ఎస్ఎంఎస్‌లు పంపడంతో పాటు రైతు భరోసా కేంద్రాలలో ప్రతి రైతుకు పంట నమోదు వివరాలకు సంబందించి రసీదు అందజేయాలన్నారు. రైల్వేకోడూరు, మదనపల్లి ప్రాంతాలలో పండ్లతోటల పెంపకం పట్ల రైతులు ఆసక్తి చూపడం జరుగుతుందన్నారు. ఈ ప్రాంతాలలో పండ్ల తోడలు మరింత అభివృద్ధి చెందే విధంగా రైతులకు తగిన మెలుకువలు ఇవ్వాలన్నారు. రైతు బాగుంటే సమాజం బాగుంటుందనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధికి అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ఈ దిశగా అధికారులందరు పనిచేయాలన్నారు. రబీ సీజన్‌లో భాగంగా రైతు భరోసా కేంద్రాలలో రైతులకు సబ్సిడితో కూడిన నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. పంట సాగు నుంచి దిగుబడి వరకు అన్ని దశల్లో క్షేత్ర స్థాయిలో వ్యవసాయాధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. గ్రామాల వారిగా ఆర్‌బికేల పరిధిలో వ్యవసాయ సహాయకులు ఆయా ప్రాంతాల్లో పండించే పంటలు, వాటిని ఆశించే చీడపీడలు, తెగుళ్లు నివారణ, ఆయా పైర్లకు అందాల్సిన పోషక విలువలు, ఎరువులు వాడకం మొదలయిన ప్రక్రియల నిర్వహణపై రైతులకు ముందస్తు అవగాహన కల్పించాలన్నారు. రైతులు పశుగ్రాసంతో పాటు నవధాన్య పంటలను కలిపి పండించి వాటిని పశువులకు మేతగా ఉపయోగించాలన్నారు. ఇలా చేయడం వల్ల పాలల్లో వెన్న శాతం నాణ్యత పెరుగుతుందన్నారు. జిల్లాలోని రైతులందరిని ప్రోత్సహించి పశుగ్రాసంతో పాటు నవధాన్య పంటలను సాగు చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలన్ని ఈ సమావేశంలో పరిష్కరించడం జరిగిందని అదేవిధంగా ఈ సమావేశంలో సభ్యులు లేవనెత్తిన సమస్యలన్నీ కూడా త్వరితగతిన పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, వ్యవసాయ అధికారులు, వివిధ శాఖల హెచ్‌వోడీలు పాల్గొన్నారు.

మత సామరస్యాన్ని చాటడంలో ప్రపంచంలోనే మొదటి స్థానం భారత్ దే : డిఎస్పీ శ్రీధర్

అయ్యప్పస్వాములకు భిక్ష ఏర్పాటుతో భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటిన ముస్లింలు



రాయచోటి, నవంబర్ 25 ప్రభాతవార్త :

మా మతం గొప్పది, లేదు లేదు మా మతం గొప్పదని ప్రచారం చేసుకుంటూ నిశ్శబ్ద విష సంస్కృతి వ్యాప్తి చెందుతున్న ప్రస్తుత సమాజంలో మానవులంతా ఒక్కటే, మనందరి భగవంతుడు ఒక్కటేనని, భిన్నత్వంలో ఏకత్వం దేశ ప్రగతికి మూలమంత్రం సిద్ధాంతాన్ని నరనరాన జీర్ణించుకొని కులమతాలకు అతీతంగా సామాజిక కార్యక్రమాలు చేపడుతున్న ముస్లిం సోదరులు మైనారిటీ హక్కుల సమితి ఆధ్వర్యంలో అన్నమయ్య జిల్లా, రాయచోటిలోని మణికంఠ గిరి అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప మాల ధరించి, అయ్యప్ప దీక్షలో ఉన్న స్వాములకు రాత్రి భిక్ష ఏర్పాటు చేయడం జరిగింది. మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి ఆహ్వానాన్ని మన్నించి, భిక్షను ఆరగించిన అయ్యప్పస్వాములకు ఇందుకు సహకరించిన అయ్యప్ప సేవ సొసైటీ పెద్దలకు ఫారూఖ్ షిబ్లీ కృతజ్ఞతలు తెలిపారు. భిక్ష కార్యమానికి ముఖ్య అతిథులుగా షిబ్లీతో పాటు, రాయచోటి సబ్ డివిజన్ డియస్పి శ్రీధర్, అర్బన్ సిఐ సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు. షిబ్లీ, డియస్పి, సిఐలు రాత్రి పూజల అనంతరం అయ్యప్ప స్వాములకు భిక్షను వడ్డించారు. ముస్లిం సోదరులు బిక్ష ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందని, మానవులంతా అందరూ సమానమేనని అందరి దేవుడు ఒక్కడేనని సబ్ కా మాలిక్ ఏక్ హై అంటూ నినాదమిచ్చారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర కార్యదర్శి మౌలానా హుస్సేన్, రాయచోటి కమిటీ సభ్యులు మస్తాన్, అష్రఫ్ అలీ, సగీర్, మరియు పెద్దఎత్తున ముస్లిం సోదరులు భిక్ష వడ్డిస్తూ స్నేహపూరిత వాతావణంలో మతసామరస్యాన్ని చాటారు.

అర్ధరాత్రి వృద్ధునిపై కత్తితో దాడి

హుటాహుటిన కడప రిమ్స్‌కు తరలింపు

కమలాపురం, నవంబర్ 25 ప్రభాతవార్త :

కమలాపురం మండల పరిధిలోని విభరాపు రం గ్రామంలో అర్ధరాత్రి సమయంలో పుత్తా పెద్దయల్లారెడ్డి పై అతనిసమీప బంధువు కత్తితో దాడిచేసి పరార్ అయ్యాడు.పుత్తా యల్లారెడ్డి కోడలి వాళ్ల చిన్నాన్న కొడుకు అయినటువంటి శివప్రసాద్ రెడ్డి దాడిచేసి గాయపరిచి నట్లు తెల్పిన బందువులు.క్షతగాత్రున్ని108లో కడపరిమ్స్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించిన ఎస్సై చిన్నపెద్దయ్య ,పోలీసుల సమాచారం మేరకు సమీప బంధువుకావడంతో హైదరాబాద్ నుంచి వచ్చిన శివప్రసాద్ రెడ్డి ని ఇంట్లోకి రానిచ్చిన యల్లారెడ్డి.అర్ధరాత్రి దాటిన తర్వాత బీరువాతాళాలు ఇవ్వాలంటూ మీ కోడలి డాకుమెంట్లు తీసుకురమ్మన్నారూ అంటూ హడావుడి చేసిన శివప్రసాద్ రెడ్డి.తనవద్ద యిటువంటి డాకుమెంట్లు లేవని తాళాలు ఇవ్వనని తెలపడంతో అక్కడే ఉన్న కత్తితో రెండుకత్తి పోట్లుతో యల్లారెడ్డిపై దాడి చేశాడు, బాధితుడు గట్టిగా కేకలు వేయడంతో కంగారుగా భార్య రావడంతో ఆమెపై కూడా దాడి తలుపులు తెరిచి చుట్టుప్రక్కల వారు రావడంతో తనద్విచక్ర వాహనంపై పరారైన నిందితుడు, హైదరాబాద్ నుంచి ద్విచక్ర వాహనంపై వచ్చినట్లు తెలుస్తోంది. కేసునమోదుచేసి విచారిస్తున్నట్లు తెలిపిన ఎస్సై చిన్న పెద్దయ్య తెలిపారు.

పేదలందరికి సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

పెండ్లిమర్రి, నవంబరు 25, ప్రభాతవార్త:

మండలంలోని కొండూరు గ్రామ సచివాలయ పరిధిలోని ఉలవలపల్లి గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతి గడపకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏ సమస్యలున్నా తమ దృష్టికి తీసుకు రావాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో భూ సమస్యలు, డ్రైనేజీ, కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు నూతన భవనాలు కావాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అక్కడే ఉన్న అధికారులతో చర్చించి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ అందిస్తున్న సుపరిపాలన చూసి ప్రజలు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో అపూర్వ స్వాగతం పలుకుతున్నా రన్నారు. ఉలవలపల్లె గ్రామంలో డ్రైనేజీ వాటర్ వీధిలోకి వదలకుండా గుంతలు తవ్వుకోవాలని గుంతకు రూ.5వేలు చొప్పున నగదు అందిస్తామన్నారు. మూడున్నరేళ్ల కాలంలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ద్వారా ఎంత లబ్ధి చేకూరిందో వివరించడం జరిగింది.

సింహవాహనంపై సుబ్రమణ్యంస్వామి నగరోత్సవం

వాల్మీకిపురం, నవంబరు 25 ప్రభాతవార్తః

పట్టణ పడమర పొలిమేరలోని ధర్మా పదం సమూహాలయంలో షిరిడిసాయి సాలి గ్రామ తరునారాయణ ధార్మిక సేవా ట్రస్టు ఆధ్వర్యంలో ప్రథమ వార్షికోత్స వాలలో భాగంగా శుక్రవారం విశేష పూజా కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకు న్నాయి. ఉదయం సుప్రభాతసేవ, మొదలు ఆలయంలోని గణపతి, సుబ్రహ్మణ్య స్వామి లింగోద్భవ మహాశివుడు, షిరిడిసాయిబాబాలకు శనేశ్వరసా ్వమి తదితర మూల దేవత విగ్రహాలకు అభిషేకం, విశేష అలంకారణలతో పూజలుజరిగాయి. అనం తరం భక్తజనం నడుమ దశ శాంతిహోమాలు నిర్వహించారు. అనంతరం నేహా బందర నిర్వహించిన నాట్య ప్రదర్శనలు భక్తులకు అలరించాయి. చివరగా రాత్రికి సింహవాహనంపై శ్రీవల్లీదేవసేన సమేతులైన సుబ్రమణ్యస్వాములకు విశేష అలం కరనలు చేసి నగరోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులను అన్న ప్రసాద వితరణకార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంటో ట్రస్టు వ్యవస్థాపకులు శ్రీనివాసా చార్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

విష జ్వరాల పట్ల అవగాహన కల్పించాలి

జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్

కలకడ, నవంబరు 25 ప్రభాతవార్తః

విష జ్వరాలపట్ల గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్న మయ్య జిల్లా మలేరియా అధికారి వేణుగోపాల్ సిబ్బందికి సూచించారు. శుక్రవారం మండలంలోని ఎర్రకోటపల్లె ప్రాథమిక పీహెచ్‌సీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. వైద్యశాలలో రికార్డులు, సిబ ంది హాజరు ల్యాబ్‌లో ఉన్న పరికరాలును తనిఖీచేశారు. అనంతరం బొజ్జగుంటపల్లె గ్రామంలో కీటక జనిత వ్యాధుల కార్యక్రమంఫ్రైడే డ్రై డే కార్యక్రమాలను పరిశీ లించారు. మురుగు కాలువల్లో నీరు నిల్వ ఉన ప్రదేశాలలో లార్వా ఉన్నది లేనిది పరిశీలించారు. దోమల వల్ల వచ్చే వ్యాధుల గురించి వాటి అనర్థాల గురించి తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలకు దోమల పట్ల వచ్చే డెంగీ, మలేరియా, చికన్ గున్యా, పైలేరియా మెదడువాపు వ్యాధులు గురించి తెలియజేసి గ్రామాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను, చర్యల గురించి సూచించారు. కార్యక్రమంలో వైద్యా ధికారులు కిషోర్‌కుమార్‌రెడ్డి, జవహర్‌బాబు, ఎంపీహెచ్‌ఈఓ జాయ రామయ్య, సుబ్బరత్న, ముజీబ్‌బాషా, రెడ్డెమ్మ, వరలక్ష్మీ

లింగ వివక్షత చూపడం నేరం

కలకడ, నవంబరు 25ప్రభాతవార్తః

లింగ వివక్షత చూపడ నేరమని ఎంపీపీ శ్రీదేవి రవికుమార్ కొనియాడారు. శుక్రవారం మండల కేంద్రమైన కలకడ వెలుగు కార్యక్రమంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈనెల 25 నుంచి వచ్చేనెల 23వ తేదీ వరకు లింగ వివక్షత మాస ఉత్సవాలు నిర్వహి స్తున్నట్లు తెలిపారు. వెలుగు కార్యాలయం నుంచి స్థానిక బస్టాండు వరకు ర్యాలీ నిర్వహించి పోలీసు స్టేషన్ ఎదుట మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సీహెచ్ నారాయణ, రెడ్డెప్ప నాయుడు, రమేష్, నందిని, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ , డ్వా క్రా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాను పారదర్శకంగా చేపట్టాలి

పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః

2022 -23 సంవత్సరానికి సంబం ధించి ఓటరు లిస్టు స్వచ్ఛీకరణను పార దర్శకంగా చేపట్టాలని తహశీల్దారు రవి అన్నారు. సోమవారం స్థానిక ఎంపీ డీఓ కార్యాలయంలో బీఎల్‌ఓలకు, సచివా ల య సిబ్బందికి సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరుకు ఆధార్ తప్పనిసరిగా అనుసంధానం చేయాలన్నారు. రాష్ట్ర రోల్ అబ్జ ర్వర్ పీఎస్ ఐఏఎస్ ప్రద్యుమ్న అన్నమయ్య జిల్లా పర్యటనలో భాగంగా సోమ వారం పీలేరులో ఓటర్ల జాబితాపై సమావేశం ఉంటుందనీ, రికార్డులను ప్రతి ఒక్కరు సంసిద్ధం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్నికల డీటీ కిరన్, సచివాలయ సిబ ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించాలి

పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః

విద్యార్తుల్లో కనీస అభ్యర్థన సామర్థ్యా లను పెంపొందించాలని కోర్సు డైరెక్టర్ జి.రంగనాథరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పీలేరు, కేవి.పల్లె, కలకడ మండలాల్లో పనిచేస్తున్న 6,7,8 తరగతుల బోధించే ఉపాధ్యాయులకు ఒక్క రోజుపాటు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లాలో పైలెట్ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మూడు సబ్జెక్టులకు సంబంధించి గణితం, సాంఘిక శాస్త్రం, విజ్ఞానశాస్త్రం ఉపాధ్యాయులు 250 మందికి శిక్షణ ఇవ్వడం జరిగిందని విద్యార్థులు కనీస అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించి కనీస సామర్థ్యాలను మెరుగుపరిచేవిధంగా విద్యను అభ్యసించా లన్నారు. కార్యక్రమంలో రిసోర్సుపర్సన్ శ్రీరాములునాయుడు, సుధాకర్, సీఆర్‌పీలు మురళీధర్‌రాజు, నాగరాజ, అశోక్, మాధవి పాల్గొన్నారు.

సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యం

గోపవరం,నవంబర్ 25 ప్రభాతవార్త;

సమిష్టి కృషితోనే మండలం అభివృద్ధి చెందుతుందని మండల ప్రత్యే కాదికారి ఎం,నాగరాజు అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం అభివృద్ధి పనులపై ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఆ యా గ్రామ సచివాలయ అదికారుల ఆద్వర్యంలో జరిగే అన్ని రకాలై అభివృద్ధి పను లను ప్రజలు పద్వినియోగ పరచుకోవాలన్నారు. ఎంపిడిఓ హరినారాయణ మాట్లాడుతూ కార్యదర్శులు ప్రజలకు అందుబాటులో ఉన్నారన్నారు. పరిశుభ్రత విషయంలో ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. ఎమ్మార్వో జీవన్‌కుమార్ రెవిన్యూ శాఖకు సంబందించిన విషయాలను ఆయా గ్రామ సచివాలయాల అదికారులతో చర్చించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి హసీనా పాల్గొన్నారు.

రసాయనిక ఎరువులను క్రమబద్ధికరించాలి

గోపవరం,నవంబర్ 25 ప్రభాతవార్త;

మండల రైతులు రసాయక ఎరువులను క్రమ బద్ధికరించాలని బద్వేలు వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం. నాగరాజు అన్నారు. మండ లంలోని బ్రా హ్మణపల్లెలో ఉన్న రైతు బరోసా కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. కార్యక్రమం లో బాగంగా ఆగ్రామంలో ఏర్పాటు చేసిన పైర్లను పరిశీలించారు. రసాయనిక ఎరువుల వాడకం వల్ల పొలంలో సారవం తం తగ్గిపోతుందన్నారు. అనంతరం దృవీకరణ పత్రాలను పంపిణీ చేసారు.

జగన్ పాలనలో రాష్ట్ర పురోగతి

కడప కార్పొరేషన్, నవంబరు 25, ప్రభాతవార్త:

సీఎం వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అబి వృద్ధి చేస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ గోపాలకృష్ణ అన్నారు. ఉప ముఖ్యమంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు కడప అభివృద్ధి కోసం పాటుపడుతున్నారని కొనియాడారు. శుక్రవారం మంత్రి అంజాద్‌బాషా, మేయర్ సురేష్‌బాబులను గోపాలకృష్ణ కలిసి వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గోపాలకృష్ణ మాట్లాడుతూ కడప మార్కెట్ యార్డు డైరెక్టర్‌గా నియమించినందుకు వారికి ధన్య వాదాలు తెలిపినట్లు పేర్కొన్నారు. 3వ డివిజన్ ఇన్‌ఛార్జి సుదర్శన్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల కోసం పాటుపడుతున్నారని కొనియాడారు.

ఓటు నమోదు కోసం ఇన్ని పాట్లా ..!

ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 25, ప్రభాతవార్త :

రాజ్యాంగం ఇచ్చిన ఓటు హక్కు నమోదు కోసం ఉపాధ్యాయులు ఇన్ని పాట్లు పడాల్సి వస్తుందా అంటూ ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆవేదన చెందారు. పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఎన్నికల సంఘం విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితాలో అన్ని అర్హతలు ఉన్న ఉపాధ్యాయుల పేర్లు లేకపోవడం బాధాకరమన్నారు. ఆన్లైన్లో దరఖాస్తు చేసు కున్నప్పటికీ బిఎల్‌ఓలు పరిశీలించకపోవడంతో పాటు వివిధ కారణాలను సాకుగా చూపుతూ అర్హులైన వారి ఓట్లను నమోదు చేయలేదన్నారు. స్వాతంత్రం వచ్చి 75 ఏళ్లు కావస్తున్న, నేడు 73వ రాజ్యాంగ దినోత్సవం జరుపుకుంటున్న ఇప్పటికీ ఓటు నమోదు ప్రక్రియ సంక్లిష్టంగా చేయడం సబబు కాదన్నారు. ఓటరు నమోదు కోసం ప్రజలను చైతన్యపరచాల్సిన అధికారులే ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుమన్నారు. కొన్ని ప్రాంతాల్లో ఒకే ఓటరు పేరు ఓటరు జాబితాలో మూడు, నాలుగు సార్లు చేర్చడం అధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణ అని చెప్పారు. ఉపాధ్యాయులే స్వయంగా ఆన్లైన్లో ధ్రువీకరణ పత్రాలు, ఫోటోలతో సహా తమ వివరాలు నమోదుచేసి అధికారుల పనిభారాన్ని తగ్గించినా అధికారులు కనీసం వాటిని పరిశీలించకుండా బుట్టదాఖలు చేయడం అన్యాయమన్నారు. కావున ఇదివరకే ఆన్లైన్లో నమోదుచేసిన దరఖాస్తుల ఆధారంగా ఉపాధ్యాయులను ఓటరు జాబితాలో చేర్చాలని ఆయన డిమాండు చేశారు.

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా చీకటి చార్లెస్

కడప వైద్య విభాగం, నవంబరు 25, ప్రభాతవార్త:

ఏపీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా కడప జిల్లా నుంచి చీకటి చార్లెస్‌ను ఏపీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్య క్షులు డా.శైలజానాథ్ నియమించారన్నారు. అనం తరం చీకటి చార్లెస్ మాట్లాడుతూ నాకు ఈ పదవి వచ్చేం దుకు కృషి చేసిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసి డెంట్ డా.తులసిరెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజీవ్ రతన్‌కి, మాజీ అధ్యక్షులు నజీర్ అహ్మద్‌కు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయ కులు బండి జకరయ్యకు, సత్తార్‌కు, జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావుకు, సత్తార్ కు, జిల్లా అధ్యక్షులు నీలి శ్రీనివాసరావుకు, ధ్రువకుమార్‌రెడ్డికి, కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి చంద్రశేఖర్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బడుగు, బలహీన వర్గాలను మోసం చేసిన ప్రభుత్వం

కడప వైద్య విభాగం, నవంబరు 25, ప్రభాతవార్త:

బడుగు బలహీన వర్గాల ప్రజలకు జగన్ ప్రభుత్వం మోసం చేసిందని టీడీపీ యాదవ సాధికా రత కమిటీ జిల్లా అధ్యక్షుడు చిట్టిబోయిన సుబ్బరాయుడు యాదవ్ పేర్కొన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీలకు సంబంధించిన కార్పొ రేషన్ నిధులు చిల్లిగవ్వ కూడా ఇవ్వకుండా వర్గాల ప్రజలకు ఈ ప్రభుత్వం మోసం చేసిందని తెలిపారు. అదే విధంగా రైతులకు ఇన్సూరెన్స్ వేస్తున్నామని, సరే తప్ప చేసింది ఏమీ లేదని, కంది పంట పత్తి పంట, ఇంకా కొన్ని పంటలు కు సంబంధించి సబ్సిడీ వేయకుండా మోసం చేస్తున్నారన్నారు. సామాన్య ప్రజ ల మీద విద్యుత్తు ఛార్జీలు విప రీతంగా పెంచి నడ్డి విరిచారన్నారు.

వ్య.కా.సంఘం కడప జిల్లా నూతన కమిటీ ఎన్నిక

కడప వైద్య విభాగం, నవంబరు 25, ప్రభాతవార్త:

వ్యవసాయ కార్మిక సంఘం కడప జిల్లా 6వ మహా సభలు మైదుకూరు పట్టణంలో జరిగిన జిల్లా మహాసభ లో నూతన అధ్యక్షులుగా జి.శివకుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా వి.అన్వేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కడప నగరంలోని పాత బస్టాండు జిల్లా కార్యా లయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వి.అన్వేష్ మాట్లాడుతూ నూతన కమిటీ ఎన్నిక జరిగిందనీ, అధ్యక్షులుగా శివకుమార్, ప్రధాన కార్యదర్శిగా అన్వేష్, ఉపాధ్యక్షులుగా వెంకటేష్, నర్సయ్య, సహాయ కార్యదర్శులుగా గురువయ్య, సురేష్ బాబు, కోశాధికారి వీరయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్మడి పోలయ్య, ఇత్తడి నారాయణ, ఓబయ్య, దేవా రాయప్ప, జయ రాజ్, రవణమ్మ, ముగ్గురిని కోఆప్షన్ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

నకిలీ పట్టాలను చేసి అమ్మేవారిని వెంటనే అరెస్ట్ చేయాలి: సిపిఎం

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 25ప్రభాతవార్త:

పోరుమామిళ్ళ టౌన్ రంగసముద్రం పంచాయతీ పరిధిలోని 1271/5 సర్వే నెంబర్లలో గుర్రయ్య తన బినామీ జనాన్ని తీసుకొచ్చి పేదలు నివసించే జిబి నగర్ కాలనీలోని నిరుపేదల స్థలాలను నకిలీ పట్టాలను తయారు చేసి అక్రమణ చేయడం దుర్మార్గమని సిపిఎం పార్టీ పోరుమామిళ్ళ మండల కార్యదర్శి భైరప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ నిర్మాణం మరళ రెండవ రోజు కూడా చేయడంపై వెంటనే 144 శిక్షణ కింద బోర్డు పెట్టాలన్నారు. శుక్రవారం తహశీల్దార్‌కి వినతిపత్రం సిపిఎం నాయకులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పోరుమామిళ్ళ మండల కమిటీ సభ్యులు బీబి, లూర్తు మేరి, రవి, బాల గుర్రయ్య తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ సంస్కరణలో భాగమే గడపగడపకు మన ప్రభుత్వం : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు నవంబర్ 25, ప్రభాతవార్త

నియోజకవర్గంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టి 150 రోజులు పూర్తి అయిన సంద ర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ శికిలగిరి ఇర్ఫాన్ భాష ఆధ్వర్యంలో నిర్వహిం చిన వేడుకలలో ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా డప్పు వాయిద్యాలతో రాచ మల్లుకు స్వాగతం పలికారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు మాట్లాడుతూ 150 రోజులుగా ప్రజల గడపను తడుతూ ఎన్నో సమస్యలను గుర్తించామన్నారు ప్రొద్దు టూరు నియోజకవర్గం లో 22 సచివాలయాలకు గాను 16 కోట్ల 40 లక్షలు నిధు లు సమకూర్యా అన్నారు ప్రతి గ్రామంలో ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల ఏర్పాటు ముమ్మ రం చేశామన్నారు. వార్డు కౌన్సిలర్ ఇర్ఫాన్ భాష మాట్లాడుతూ ముస్లిం సమాజానికి దత్తపుత్రుడు ఎమ్మెల్యే రాచమల్లు అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగ రాజు వైసిపి సీనియర్ నాయకులు కాకర్ల నాగ శేషారెడ్డి కౌన్సిలర్లు షేక్ కమాల్ బాష ఎల్లాల మహమ్మద్ గౌస్ జిలాని సత్యం రాగుల శాంతి వైసిపి నాయకులు పాలగిరి ఖాజా రాగా నర సింహారావు వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి దస్తగిరి సుధాకర్ మాదిగ పాల్గొన్నారు

జాతీయ స్థాయి స్కేటింగ్‌లో చిన్నారి పుష్పల్‌రెడ్డికి అవార్డు

బి.కొత్తకోట నవంబర్ 25, ప్రభాతవార్త

పువ్వు పుట్టగానే పరిమళి స్తుంది... అనేదాన్ని నిజం చేశాడు ఓ బుడతోడు. జాతీయ స్థాయిలో స్కేటింగ్ అవార్డు తన సొంతం చేసుకున్నాడు. ప్రాథమిక విద్య అభ్యసిస్తూనే జిల్లా, రాష్ట్రస్థాయి దాటి జాతీయ స్థాయిలో పాల్గొంటూ అనేక అవార్డులను గెలుపొందుతున్నాడు. మోటుకు పంచాయతీ పరిధిలోని చిన్న పల్లెకు చెందిన తల్లి మిట్టపల్లి విజయలక్ష్మి తండ్రి వెంకటరమణారెడ్డి దంపతుల కుమారుడు పుష్పల్ రెడ్డి నాలుగు సంవత్సరాల వయసు నుంచే స్కేటింగ్‌పై మక్కువును కనపర్చే వాడని , పుష్పల్ రెడ్డి చూపించే ఆటతీరును మరింత ఉన్నతస్థాయికి తీసుకెళ్లాలి అనే తపనతో స్కేటింగ్ అకా డమీలో స్కేటింగ్ లో శిక్షణ ఇప్పించడం జరిగిందని తల్లిదండ్రులు అన్నారు. ఈ బుడతోడు బెంగళూరులోని సెంట్ ఫిలోమినన్ ఇంట ర్నేషనల్ స్కూల్లో ఏడవ తరగతి చదువుతూనే రాష్ట్ర, జాతీయ స్థాయిలో జరిగే స్కేటింగ్ పోటీల్లో పాల్గొంటూ అనేక విజయాలు సొంతం చేసుకుని పలువురు మనల్ని పొందుతున్నాడాని తల్లితండ్రులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అంతర్జా తీయ స్థాయిలో స్కేటింగ్లో పాల్గొని మరిన్ని విజయాలు సాధిస్తాడాని ఆశాభావం వ్యక్తం చేశారు.

శకుని మేనమామలా ముఖ్యమంత్రి

- నాసిరకంగా జగనన్న గోరుముద్ద

వేంపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త :

విద్యార్థులకు ఒక్కపూట కూడా కడుపునిండా తిండి పెట్టలేని ప్రభుత్వం ఒక ప్రభుత్వమేనా? అని ఏపీసీసీ మీడి యా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవా రం వేంపల్లెలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కడప జిల్లా బ్రహ్మంగారిమఠం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు గురువా రం జగనన్న గోరుముద్ద పథకం కింద వండిన నాసిరకం సాంబారన్న తినలేక 4కిలోమీటర్ల దూరంలో ఉన్న అచలానంద ఆశ్రమంలో భోజనం తిని స్కూల్‌కు రావడం దురదృష్టకరం అన్నారు. వైకాపా పాలనలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తం తయారైందని ఆయన అన్నారు. 3, 4, 5 తరగతులను ప్రాథమిక విద్య నుండి వేరుచేసి హైస్కూల్ విద్యలో విలీనం చేయడం పిచ్చి తుగ్లక్ చర్యగా తులసిరెడ్డి అభిప్రాయపడ్డారు. దీనివల్ల ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తగ్గుతోందన్నారు. పాఠశాల విద్యలో తెలుగు మాధ్యమాన్ని రద్దు చేయడం ఒక చారిత్రక తప్పిదం అని తులసిరెడ్డి ఘాటుగా వ్యాఖ్యానించారు. విద్యార్థుల పాలి ట శకుని మేనమామగా, కంస మేనమామగా జగన్ తయారు కావడం గర్హనీయ మని తులసిరెడ్డి పేర్కొన్నారు.

లింగ వివక్ష తగదు

వేంపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త :

ర్యాలీ చేస్తున్న దృశ్యం

ఆడ, మగ అనే లింగ వివక్ష తగ దని వేంపల్లె మండల ప్రత్యేకాధికారి రవీంద్రనాథరెడ్డి అన్నారు. వేంపల్లెలో శుక్రవారం లింగ వివక్షతకు వ్యతిరేకంగా మహిళా సంఘ సభ్యులు ర్యాలీ నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో మల్లికా ర్జునరెడ్డి, మండల సమాఖ్య అధ్యక్షురాలు సులోచన, వెలుగు సిబ్బంది, వీవో ఏలు, స్వయం సహాయ సంగాల సభ్యులు పాల్గొన్నారు. మహిళలపై జరుగు తున్న హింసకు వ్యతిరేకంగా, దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని మహిళలు నినాదాలు చేశారు.

జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్

వేంపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త :

పరిసరాలు శుభ్రం చేస్తున్న విద్యార్థినులు

వేంపల్లెలోని వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ 2.0 కార్యక్రమం నిర్వహించినట్లు ప్రోగ్రాం అధికారి ఓబుళరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కళాశాల ఆవరణలోని పిచ్చిమొక్కలు, కంపెట్లు, వ్యర్థ పదార్థాలు, ఇతర వాటిని విద్యార్థులు తొలగించా రు. ఆయా ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛభారత్ పథకం ద్వారా పరిసరాల పరిశుభ్రతతో పాటు మొక్కలు నాటేం దుకు చక్కటి ప్రదేశాన్ని ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ ఎస్ యూనిట్2 ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ మల్లేశ్వరమ్మ పాల్గొన్నారు.

ఏపీ రైతు సంఘం నూతన కమిటి ఏర్పాటు

కొండాపురం, నవంబరు 25, ప్రభాతవార్త :

ఏపీ రైతు సంఘం నూతన గౌరవాధ్యక్షు లు గా యం.మనోహర్‌బాబు, అధ్యక్షులుగా జయంతు, ఉపాధ్యక్షులుగా అమర్‌నాథరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వై.వి.సుదర్శన్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా మాధవరెడ్డి, నరేష్, కోశాధికారిగా ప్రభాకర్‌రావులను ముఖ్య అతిథులుగా విచ్చేసిన రైతు సం ఘం గౌరవాధ్యక్షులు సుబ్బారెడ్డి, జిల్లా నాయకులు కొమ్మద్ది ఈశ్వరయ్య, ఏఐ టీయూసీ మండల కార్యదర్శి వెంకటరమణల ఆధ్వర్యంలో నియమించారు. అలాగే కమిటి సభ్యులుగా వెంకటరాయప్పనాయుడు, సుబ్బారెడ్డి, రామాంజనేయులు, జనార్ధన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గండికోట ప్రాజెక్టు పడమర ఉన్న గ్రామాలకు త్రాగు, సాగునీటి కొరకు బెడుదూరు గ్రామ కొండకు ఒక మినీ రిజర్వాయరు ఏర్పాటు చేయాలని, గండి కోట ప్రాజెక్టు ముంపు వాసులకు 2ఎకరాల సాగుభూమి ఇవ్వాలని, సుగుమంచి పల్లె గ్రామాన్ని పూర్తిగా ముంపులోకి తీసుకోవాలని, 20 గ్రామాలలో ఉన్న సప్లి మెంటరీ లిస్టుకు సంబంధించిన వారికి వెంటనే పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు.

29న ఈడిగపాళెంలో శ్రీ సుబ్రహ్మణ్య షష్టి వేడుకలు

రాజంపేట, నవంబర్ 25ప్రభాతవార్త:

రాజంపేట పట్టణం ఈడిగపాలెంలో వెలిసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వాముల ఆలయంలో ఈ నెల 29న మంగళవారం ఉదయం 6 గంటలకు తమిళనాడులోని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి క్షేత్రం తిరుత్తణిలో జరిగే విధంగా ప్రత్యేక అభిషేకాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త మలిశెట్టి అనసూ యమ్మ తెలిపారు. పొడి బెల్లం, సుగంధాల అరటిపండ్లు, తెనె, యాపిల్స్, ముంతమామిడిపప్పు, బాదంపప్పు, ఎండుద్రాక్ష ఇతర డ్రైఫ్రూట్స్‌తో కలిపి ప్రత్యేక అభిషేకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వా ముల మూలవిరాట్టులకు భక్తుల స్వహస్తాలతో ప్రత్యేక అభిషేకం ఉంటుందన్నా రు. అలాగే శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యస్వామి పంచలోహ మూర్తులకు భక్తుల చేతుల మీదుగా మధ్యాహ్నం వరకు పాలాభిషేకం ఉంటుంద న్నారు. అనంతరం అష్టోత్తర కుంకుమార్చనతో పాటు ప్రత్యేక పూజలు ఉంటాయ న్నారు. మూలవిరాట్టులకు వెండికవచధారణతో ప్రత్యేక అలంకరణ ఉంటుం దన్నారు. భక్తులకు అభిషేక ప్రసాద వినియోగం ఉంటుందన్నారు. కనుక భక్తులు శ్రీ సుబ్రహ్మణ్య షష్టి వేడుకల్లో విరివిగా పాల్గొని స్వామివారి కృపా కటాక్షాలకు పాత్రులు కావాలని అనసూయమ్మ కోరారు.

మల్టిమీడియా టెక్నాలజీపై అతిథి ఉపన్యాసం

కడప.నవంబర్ 25 ప్రభాతవార్త

కెఎస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల కెరీర్ డెవలప్మెంట్ సెల్, సి ఎస్.ఐ. చాప్టర్, కల్చరల్ విభాగం వారి సంయుక్త ఆధ్వర్యంలో మల్టీమీడియా టెక్నా లజీ ఇన్ క్రియేటివ్ ఇండస్ట్రీస్ అనే అంశంపై బీటెక్ చివరి సంవత్సరం చదువు తున్న విద్యార్థులకు అతిథి ఉపన్యాస కార్యక్రమాన్ని శుక్రవారం కెఓఆర్ సబాస మావేశం నందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా హాజరైన శ్రీ డేవిడ్ ధర్మరాజ (ఐకాట్) డైరెక్టర్ మల్టీమీడియా బెంగళూరు వారు మాట్లాడుతూ ఇంజనీరింగ్ విద్యలో సాంకేతిక సామర్థ్యం చాలా ముఖ్యమైన భాగం అని ఇంజనీర్లు వృత్తి నైపుణ్యాలు వైఖరి పట్ల బాగా అభివృద్ధి చెందడం కూడా అంతే ముఖ్యమని తెలుపుతూ ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు నైపుణ్యాలను, స్వీయ అభ్యాసం, సృజనా త్మకత ఆలోచన, సమర్థవంతమైన కమ్యూనికేషన్, ఆత్మవిశ్వాసం, వృత్తిపరమైన బాధ్యత, పరిణతి వంటి, వైఖరిలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ వి.ఎస్.ఎస్ మూర్తి మాట్లాడుతూ మల్టీమీడియా టెక్నాలజీ వివిధ పరిశోధనల ప్రకారం మల్టీమీడియా యొక్క ప్రయోజనం కంటెంట్ ఏమిటంటే శబ్ద, దృశ్యమాన, యానిమేషన్ ప్రాతినిధ్యాల మధ్య కనెక్షన్లను ఏర్పరచుకునే మనిషి మెదడు సామర్థ్యానికి ఇది ఎంతో దోహదపడుతుందని తెలిపారు.

ప్రతి పథకం రైతులకు అందాలి

జమ్మలమడుగు, నవంబరు 25, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో శుక్రవారం ఆర్బీకే సిబ్బందితో పలు పథకాల పనితీరు గురించి క్షేత్రస్థాయి సిబ్బందితో సమావేశం నిర్వహించినట్లు మండల వ్యవసాయాధికారి మారెడ్డి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండి ప్రతి పథకం వారి ముగింకు చేరే విధంగా సిబ్బంది పని చేయాలన్నారు. ప్రతి ఆర్‌బీకేలో వ్యవసాయ శాఖ ద్వారా అమలు చేసే ప్రతి రిజిస్టరును సక్రమంగా రాసి ఉంచుకోవాలని పేర్కొన్నారు. పొలంబడి రైతుల జాబితాను తయారు చేసి ప్రతి వారం పొలంబడి నిర్వహించి రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయ కులు, ఉద్యాన సహాయకులు ఉద్యాన సహాయకులు బహుల ప్రయోజనం విస్తరణాధికారులు పాల్గొన్నారు.

అంకిత భావంతో పని చేస్తున్న సీఐ అశోక్‌రెడ్డి

– కడప డీఎస్పీ వెంకట శివారెడ్డి

కడప క్రైం, నవంబరు 25, ప్రభాతవార్త:

విధుల పట్ల అంకిత భావంతో పని చేస్తూ సత్ఫలితాలను సాధించే సీఐ అశోక్ రెడ్డి అని గర్వంగా చెప్పవచ్చని కడప డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి కొనియా డారు. కడప చిన్నచౌకు సీఐగా 3, 4 సంవత్సరాల పాటు సమర్థవంతంగా పని చేసి కడప రూరల్ సీఐగా ఇటీవల బాధ్యతలను చేపట్టిన అశోక్‌రెడ్డి శుక్రవారం చిన్నచౌకు పోలీసుస్టేషన్ అధికారు లు, సిబ్బంది శ్రీకృష్ణ ఫంక్షన్ హాలులో ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహిం చారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డీఎస్పీ మాట్లాడుతూ సీఐ అశోక్‌రెడ్డి సమర్థవంతంగా నేరాల నియంత్రణలో తమ వంతు బాధ్యతగా విధులు నిర్వహిం చారని కొనియాడారు. సీఐ అశోక్‌రెడ్డి మాట్లాడుతూ తమ పోలీసు ఉన్నతాధికారులైన ఎస్పీ అన్బురాజన్, డీఎస్పీ వెంకటశివారెడ్డి సహకారంతో పోలీసు స్టేషన్‌లో ఇండోర్, ఔటడోర్ వ్యవస్థ పటిష్టంగా విధులను నిర్వహించ గలిగా నన్నారు. కార్యక్రమంలో సీఐలు ఎన్‌వీ నాగరాజు, రామచంద్ర, సయ్యద్ హాసం, రవీంద్ర నాథ్‌రెడ్డి, ఎస్సైలు ఎస్.కె. రోషన్, అమర్‌నాథ్‌రెడ్డి, అరుణ్‌రెడ్డి, రామ కృష్ణ, హెడ్ కానిస్టేబుళ్లు సుధాకర్, రామసుబ్బారెడ్డి, మహిళా పోలీసు సిబ్బంది, ప్రజా ప్రతినిదులు పాల్గొన్నారు. అనంతరం సిఐని సన్మానించారు.

27న ఎస్సీ సెల్ ప్రమాణ స్వీకార కార్యక్రమం

కమలాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:

ఈనెల 27వ తేదీ ఆదివారం జరిగే కమలాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని కమలాపురం మండల కన్వీనర్ రాఘవంరెడ్డి, కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు గన్నేపాటి మల్లేష్, కమలాపురం నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షుడు పుల్లగూర శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శుక్రవారం తెదేపా కార్యాలయంలో ఎస్సీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆదేశాల మేరకు ఈనెల 27వ తేదీ అడ్డరోడ్డులోని అంబేద్కర్ సర్కిల్ నుంచి తెదేపా కార్యాలయం వరకు ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో ర్యాలీ అనంతరం కమలాపురం తెదేపా కార్యాలయంలో నియోజక వర్గ ఇన్‌ఛార్జి పుత్తా నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కమలాపురం నియోజకవర్గం ఆరు మండలాల ఎస్సీ సెల్ కమిటీల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందన్నారు.

కమలాపురం రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన పి.సత్యబాబు

కమలాపురం, నవంబరు 25, ప్రభాతవార్త:

కమలాపురం నూతన సీఐగా పి. సత్యబాబు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన కడప సీసీఎస్ నుంచి కమలాపురం సీఐగా బాధ్యతలు చేపట్టా రు. ఇదిలా ఉండగా ఇక్కడ పనిచేస్తున్న సీఐ రవీంద్రనాథ్‌రెడ్డి అన్నమయ్య జిల్లా స్పెషల్ బ్రాంచ్‌కు బదిలీపై వెళ్లారు.

లింగ వివక్షత నివారణకు చైతన్యం

తంబళ్లపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె మండలంలో లింగ ఆధా రిత వివక్షతకు వ్యతిరేకంగా గ్రామ సంఘాలు అవగాహనకు ఉద్యమించాలని మహిళా సంఘాలు తీర్మానించాయి. శుక్ర వారం ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం గంగాధర్ ఆదేశాల మేరకు జరిగిన సమీక్షలో నేటి సమాజంలో మహిళలు, బాలి కలు, ట్రాన్స్‌జెండర్లు అసమానతలు ఎదుర్కొంటున్నారని వారు స్వేచ్ఛ జీవులుగా వారి హక్కులు కాపాడుకునే విదంగా చైతన్యం నింపి వీటి నివారణ మహిళా సంఘాలు, వీవోలు విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని సీసీలు రమణ, సుబ్బ రాయ శెట్టి, భవాని శంకర్‌లు సూచించారు. వీరితో పాటు సమాజంలోని ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, మేధావులు ఇందులో భాగ స్వామ్యం కావాలన్నారు. కార్యక్రమం నేటి నుంచి నెల రోజుల పాటు ప్రతి ఒక్కరి నోటా (నయీ చేతన) కొత్త మార్పు మాట మారు మోగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీసీలు, వీవో సభ్యులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండండి: ఈఓఆర్‌డి

మదనపల్లె, నవంబర్ 25 ప్రభాతవార్త :

గ్రామాల్లో సీజనల్ వ్యాదుల పట్ల సెక్రటరీలు అప్రమత్తంగా ఉండాలని ఈఓఆర్‌డి వెంకట సుబ్బయ్య తెలిపారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలంయలో ఆయన గ్రామ సెక్రటరీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెక్రటరీలందరూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ పథకాల వేగ వంతానికి కృషి చేయాలని సూచించారు. అర్హులైన వారందరికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు చేపట్టాలన్నారు.

108లో ప్రసవం

మదనపల్లెక్రైం, నవంబర్ 25 ప్రభాతవార్త :

రామసము ద్రం మండల ఎగువ బోయపల్లికి చెందిన దొరబాబు భార్య రజిత (20)కు ప్రసవనొప్పులు రావడంతో మదనపల్లె 108కు సమాచారం అందిం చారు. స్పందించిన 108 సిబ్బంది గోపి, సాంబలు గర్భిణీని మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నొప్పులు అధికమయ్యాయి. ఈఎంటి సుఖప్రసం అయ్యేలా కృషి చేశారు. రజిత మగబిడ్డకు జన్మనించ్చింది. తల్లిబిడ్డ క్షేమంగా ఉన్నారు.

అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం

మదనపల్లెక్రైం, నవంబర్ 25 ప్రభాతవార్త :

అంతర్జాతీయ మహిళా హింసా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా కళాశాలలో, జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచంలో మహిళల మీద హింస ఏదో ఒక రకంగా నిత్యం జరుగుతూనే ఉందన్నారు. మహిళలను హింసించడం మానవహక్కులను ఉల్లంఘన చేయడమేనని కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.క్రిష్ణ వేణి అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహిళల వ్యధలను పాటల రూపంలో పాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు విష్ణుప్రియ, భవాని, మోహన్‌వల్లి, ఆదిలక్ష్మి, నమ్రత, జ్యోతి, మోహన్‌బాబు, ఖాజావల్లి పాల్గొన్నారు.

బోధ ఆయిల్ మిషన్‌కు మోక్షం కల్పించండి

తంబళ్లపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రా నికి సమీపంలోని ఇట్నేని వారిపల్లిలోని బోధ ఆయిల్ మిషన్ మరమ్మతులు చేఁట్టి జీవనోపాధి కల్పించాలని స్థానికయా నా దులు కోరుతున్నారు. 3 దశాబ్దాలు క్రితం అప్పటి ఫారెస్ట్ రేంజర్ దామోదర్‌రెడ్డి ఇట్నేనివారిపల్లెకు చెందిన సుమారు 40 యానాది కుటుంబాల జీవనోపాధి కోసం బోధ ఆయిల్ మిషన్ ఏర్పాటు చేశా రు. అప్పట్లో మల్లయ్యకొండ అడవుల్లో దొరికే బోధ సేకరించి బోధతో ఆయిల్ తయారు చేసి ఆయిల్‌ను బెంగళూరు, చెన్నై లాంటి పట్టణాల్లో అమ్మేవారు. ఈ ఆయిల్ పలు రకాల రసాయన మందులు, సబ్బుల కంపెనీలు కొనేవారు. ఆయిల్ మిషన్ మరమ్మతులకు నోచుకోవడంతో ఎవరు పట్టించుకొనే నాథుడు లేక మూత పడ్డది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బోధ ఆయిల్ మిషన్ మరమ్మతులు చేపట్టి జీవనోపాధికి వలస బాట పట్టిన గిరిజనులకు అండగా నిలవాల్సి ఉంది.

జిల్లా ఆసుపత్రిలో ఫేషియల్ యాప్‌చే అటెండెన్స్

మదనపల్లెక్రైం, నవంబర్ 25 ప్రభాతవార్త :

మదనపల్లె జిల్లా ఆసుపత్రిలో ఫేషియల్ యాప్‌చే ఉద్యోగుల అటెండెన్స్ శుక్రవారం నుంచి అమల్లోకి వచ్చాయని ఆర్‌ఎంఓ దివాకర్ తెలిపారు. ఆసుపత్రిలో గతంలో బయోమెట్రిక్‌చే అటెండెన్స్ వేసేవారన్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఈ విధానానికి స్వస్థి పలికి ఫేషియల్ యాప్‌చే సిబ్బందికి అటెండెన్స్ వేసేలా ఉత్తర్వులు జారీ చేసిందని చెప్పారు.

తెలుసుకోవే చెల్లి పుస్తకాలు పంపిణి

మదనపల్లెక్రైం, నవంబర్ 25 ప్రభాతవార్త :

పట్టణంలోని విజయభారతిస్కూల్, సిఎస్ఐ, ఆరోగ్యమాత పాఠశాలల్లో 6 నుంచి 10వ తరగతి వరకు చదివే విద్యార్థులకు రోటరీక్లబ్ ఆధ్వర్యంలో తెలుసుకోవే చెలి పుస్తకాలను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విజయభారతి పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సేతు ఆధ్వర్యంలో రోటరీక్లబ్ అధ్యక్షులు మదుసూదన్, మాజీ అధ్యక్షులు పృథ్వీరాజ్ మాట్లాడుతూ కిషోర బాలికలకు శరీరంలో వయస్సులో వచ్చే మార్పులు తీసు కోవాల్సిన జాగ్రత్తలపై ఈ పుస్తకాన్ని గైనిక్ వైద్యులు అరుణా మురళీధర్, ఎం.అనూరాధ, దంతవైద్యురాలు రూపా హరి యాణి రాశారన్నారు. ఈ పుస్తకాలను ఒక్కో విద్యార్థి చదివి మరో విద్యార్తికి ఇవ్వాలన్నారు. పాఠశాల గ్రంథాలయాల్లో అందుబాటులో పుస్తకాలు ఉంటాయన్నారు. ఈ పుస్తకాలు అందజేసిన రోటరీక్లబ్ నాయకులను ప్రిన్సిపాల్ సేతుతో పాటు ఉపాధ్యాయులు మహర్షియోగా, నిర్వాహకులు సంపంగి, వెంకటనారాయణ, గోపినాథ్, జయరామిరెడ్డి అభినందించారు.

28న వనభోజన మహోత్సవం

కలికిరి, నవంబర్ 25 ప్రభాతవార్త :

మండలంలోని పత్తేగడ పంచాయితీ కొటాల గ్రామంలో ఈనెల 28న సోమవారం జంగం సంక్షేమసంఘం వారి ఆధ్వర్యంలో వనభోజన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని జంగమ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వాసునూరి చంద్రశేఖర్, అన్నమయ్యజిల్లా జంగమ సంక్షేమసంఘం అందెల వెంకటరమణలు తెలిపారు. సోమవారం ఉదయం 11గంటలకు మహాలింగేశ్వరస్వామి ఆలయం నుంచి అక్కగార్ల గుడివరకు ర్యాలీ, అనంతరం అక్కగార్ల గుడివద్దనే ఈ వనభోజన కార్య క్రమం లో జంగమ సంక్షేమసంఘం నాయకులు చెంగయ్య, శ్రీనివాసులు, చెల్లయ్య, నాగేశ్వర్, చిన్నరెడ్డయ్య, వెంకటపతులు పాల్గొన్నారు.

కలెక్షన్ సెంటర్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకుగిట్టుబాటు ధరలు

వాల్మీకిపురం, నవంబరు 25ప్రభాతవార్తః

ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న వ్యవసాయ ఉత్పత్తుల కలెక్షన్ సెంటర్ల ద్వారా వ్యవసాయ ఉత్పత్తులకు మెరుగైన గిట్టుబాటుధరలు అందుతాయని అన్నమయ్య జిల్లా ఉద్యానశాఖ అధికిరి రవి చందబాబు అన్నారు. శుక్రవారం మండలంలోని తాళ్లపల్లెలో శ్రీసాయిమూల స్థానమ్మ రైతు పరస్పర సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కలెక్షన సెంటర్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా రైతుల సమావేశాన్ని ఉద్దేశించి రవిచంద్రబాబు మాట్లా డుతూ ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసుకున్న రైతు సంఘాలకు ప్రభుత్వం కలెక్షన్ సెంటర్లను మంజూరు చేస్తున్నారన్నారు. కార్యకమంలో రైతు సంఘం చైర్మన్ మోహన్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న సిబ్బంది చరణ్, లోకేష్, రాజేష్, రైతు సంఘం సభ్యులు పాల్గొన్నారు.

అభ్యాసన సామర్థ్యాలు పెంపొందిస్తే మెరుగైన ఫలితాలు

వాల్మీకిపురం, నవంబరు 25ప్రభాతవార్తః

విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపిందించినప్పుడే మెరుగైన ఫలితా లను సాధించవచ్చునని మదనపల్లె ఉపవిద్యాశాఖాధికారి కష్ణప్ప అన్నారు. స్థానిక పీపీసీ ఉన్నత పాఠశాల ఆవరణంలో కలికిరి, వాల్మీకిపురం, గుర్రంకొండ మండలాలకు సంబంధించిన ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంను డీవైఈఓ తనిఖీచేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల ల్లో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పెంపుకోసమే లర్నింగ్ ఇంప్రూవ్‌మెంటు ప్రోగ్రామ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తదుపరి అభ్యసన సామర్థ్యాల పెంపు ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు అందించారు. కార్యక్రమంలో ఎంఈఓ వెంకటరత్నం, హెచ్ఎం అమర్నాథరెడ్డి రవీంద్రారెడ్డి, ఉపాధ్యాయులు అన్వర్, జయరామ్, జాన్ ప్రమోద్, మండలాలకు చెందిన 170 మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వేలం పాటలో రూ.1,30,400 ఆదాయం

వాల్మీకిపురం, నవంబరు 24ప్రభాతవార్త

స్థానిక ఎక్సైజ్ సీఐ కార్యాలయ ఆవరణంలో ఎన్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంట్ మధుసూధన్ ఆధ్వర్ యంలో వివిధ కేసుల్లో సీజ్‌చేయబడిన వాహనాలకు సంబంధించి శుక్రవారం వేలం పాటలు నిర్వహించారు. ఈవేలం పాటల్లో 16 వాహనాలకు సంబంధించి వేలం పాటలు నిర్వహించగా వీటి ద్వారా రూ.1,30, 400 ఆదాయం లభించినట్లు ఎక్సైజ్ అదికారులు తెలిపారు. ఈవేలం పాటల్లో అసిస్టెంట్ ఎన్‌ఫోర్సుమెంటు సూపరింటెండెంట్ రాధాకష్ణ, సీఐ శివసాగర్, సిబ్బంది వేలం దారులు పాల్గొన్నారు.

లింగ వివక్షతకు ముగింపు పలుకుదాం

పీలేరు, నవంబరు 25 ప్రభాతవార్తః

సమాజంలో లింగ వివక్షతకు ముగింపు పలుకుదామని ఎంపీడీఓ డాక్టర్ మురళీ మోహన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం లింగ వివక్షతకు ఇక ముగింపు మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుంచి డిసెంబరు 23 వ తేదీ వరకు మాసోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. లింగ నిర్ధారణ చట్టరీత్యానేరమని అందరు సమిష్టి కషితో లింగ వివక్షతను రూపుమాపాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీ నాయక్, ఏపీఎం లక్ష్మణరెడ్డి, అంగన్‌వాడీ సిబ్బంది , డ్వాక్రా సంఘాలు పాల్గొన్నారు.

తులసిరెడ్డి మరిన్ని పదవులు అధిరోహించాలి

కడప ఏడురోడ్లు, నవంబరు 25, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా గత 3 సంవత్సరాలుగా విశేష సేవలు అందించిన డా.నర్రెడ్డి తులసిరెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధినాయ కత్వం రాష్ట్ర మీడియా, సోషల్ మీడియా చైర్మన్‌గా పదోన్నతి కల్పించడం, పొలికల్ అఫైర్స్ కమిటీలో సభ్యుడిగా తీసుకోవడం, కోఆర్డినేషన్ కమిటీలో సభ్యుడిగా తీసుకోవడం తో తులసిరెడ్డి బాధ్యతలు మరింత పెరిగాయని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు నగర అధ్యక్షుడు విష్ణుప్రీతంరెడ్డి అన్నారు. శుక్రవారం కడప జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మీడియా ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలతో పంచుకుంటున్న తులసిరెడ్డికి ఇది మరింత బలాన్ని ఇచ్చిందన్నారు. తులసిరెడ్డి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు రావాలని అభిలషించారు. శనివారం సన్మాన సభ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నగర ఉపాధ్యక్షుడు మధురెడ్డి, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మామిళ్లబాబు, సుశీల్‌కుమార్ పాల్గొన్నారు.

27న అన్నమయ్య సంకీర్తనల ఆలాపన నీరాజనం

ప్రొద్దుటూరు నవంబర్ 25, ప్రభాతవార్త

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వరపుత్ర సంకీర్త నామృతంతో శ్రీ వెంకటేశ్వరని ధ్యానించి పులకించబోయిన శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల నుండి జాలువారిన పదాలతో కూడిన సంకీర్తనల నిరాజనం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అన్నమాచార్య కళాపీటం వెల్లడించింది ఈనెల 27 ఆదివారం సాయంత్రం 8 గంటలకు బొల్లవరం శ్రీ అభయ ఆంజనేయ స్వామి ఆలయ ప్రాంగణమునందు తిరుపతి శ్రీ అన్నమాచార్య ప్రాజెక్టు గాయకులు, స్థానిక కళాకారులతో స్వరార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు కార్యక్రమానికి ఎమ్మెల్యే రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి నాగరాజు టిటిడి బోర్డు మెంబర్ టంగుటూరి మారుతి ప్రసాద్ వైసీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి పోరెడ్డి నరసింహారెడ్డి వైసిపి నాయకులు శౌరి సుభాష్ రెడ్డి అన్నమాచార్య కళాపీఠం గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసుల రెడ్డి శతావధాని నరాల రామారెడ్డి శివాలయం మాజీ చైర్మన్ శెట్టిపల్లి రాంప్రసాద్ రెడ్డిలు పాల్గొంటున్నట్లు తెలిపారు.

ఇంటింటికి సంక్షేమ ఫలాలు : ఎమ్మెల్యే

మదనపల్లె, నవంబర్ 25 ప్రభాతవార్త :

ఇంటింటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నవాజ్‌బాషా తెలిపారు. శుక్రవారం పట్టణంలోని 22వ వార్డు దొంతి వీధి సచివాలయ పరిధిలోని మార్పురి వీధి, శీనా టీస్టాల్ వద్దనుంచి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈసందర్భంగా వార్డులోని సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే నవరత్న పథకాల బుక్‌లెట్‌ను గడప గడపకు వెళ్ళి లబ్దిదారులకు అందజేసి అవగాహన కల్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడి నిరుపేదల సంక్షేమం కోసం నవ రత్నాల పేరుతో పథకాలు ప్రవేశపెట్టారన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఖనిజ సంపద చైర్‌పర్సన్ షమీంఅస్లాం, వైస్‌చైర్మెన్ జింకాచలపతి, కౌన్సిలర్లు ముబీనాసలీం, నాయకులు రఫి, సలీం,డిష్ రామక్రిష్ణారెడి, ఆర్‌వి.శివారెడ్డి, ఎస్‌వి.రమణ, రామిశెట్టి శియ్య, రాజేష్, నాయకులు బాలగంగాధర్‌రెడ్డి, రఫి, ఎస్ఎ.కరీముల్లా పాల్గొన్నారు.

ఆదర్శ పాఠశాలను తనిఖీ చేసిన ఏఎంఓ

రామసముద్రం, నవంబర్ 25 ప్రభాతవార్త:

రామసముద్రం మండలంలోని దిన్నె పల్లె పాఠశాలను శుక్రవారం ఏఎంఓ పురు షోత్తం తనిఖీ నిర్వహించారు. స్కూలులో జరుగుతున్న విద్యావిధానం, స్కూల్ పరిరక్షణ, శుభ్రతపై ఆరా తీరాతీశారు. కొందరి విద్యార్థులను ప్రశ్నలు అడగగా వెంటనే సమాదానం ఇవ్వడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. రాబోయే పరీక్షలు మంచిమార్కులు సాధించాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలోని రికార్డులను తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపా ధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారిణి హేమలత, పాఠశాల ప్రిన్సిపాల్ స్వామినాయక్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భూసర్వేపై సర్వేయర్లదే కీలకపాత్ర

తంబళ్లపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త:

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న భూ హక్కు కార్యక్రమంలో భాగంగా భూ రీసర్వేలో సర్వేయర్లు కీలక పాత్ర పోషించాలని తహసీల్దార్ కళావతి సూచించారు. శుక్రవారం ఆమె వీఆర్వో లు, సర్వేయర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇప్పటికే మండలంలో కోటకొండ, ఎర్రసానిపల్లి పంచాయతీల్లో సర్వే ప్రారంభిం చాలని సూచించారు. లబ్ధిదారులకు శాశ్వత భూ హక్కు సంక్రమిస్తుంది కాబట్టి సర్వేల నిష్పక్షపాతంగా నిర్వహించాలన్నారు. భూముల సర్వేకు సంబంధిత వీఆర్వోలు, వీఆర్ఏలు సర్వేయర్లకు పూర్తి సహకారం అందించాలని ఆదేశించారు.

మధ్యాహ్న భోజన నిర్వహణ భేష్ : ఎంఈవో

తంబళ్లపల్లె, నవంబరు 25, ప్రభాతవార్త:

తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రానికి సమీపంలోని తూర్పు దళితవాడలోని పాఠశాలలో మధ్యాహ్న భోజనం చాలా బాగుందని ఎంఈవో త్యాగరాజు ప్రశంసించారు. శుక్రవారం ఆయన తంబళ్లపల్లె పరిసరాల్లోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నిర్వహణపై తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల బోధన విధానంపై ఆరా తీశారు. విద్యార్థులను పలు ప్రశ్నలను అడిగి సమాధానాలు రాబట్టారు. విద్యార్థుల్లో ఇంకా మెరుగైన ఫలితాలు రావడానికి కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాల ఆవరణం పరిశుభ్రంగా ఉంచుకొని వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్య సూత్రాలు అవలంభించా లన్నారు. విద్యతో పాటు క్రీడలతో మనోవికాసం పెంపొందించు కోవాలన్నారు.

రేపు రావిశాస్త్రి సదస్సు

ప్రొద్దుటూరు అర్బన్, నవంబరు 25, ప్రభాతవార్త :

ప్రముఖ రచయిత రావి శాస్త్రి శత జయంతి వేడుకల సందర్భంగా 27వ తేదీ ఆదివారం ఉదయం 9:30 గంటలకు ప్రొద్దుటూరు పట్టణంలోని రోటరీ క్లబ్ కంటి హాస్పిటల్ పైన సభ నిర్వహణ జరుగుతుందని, ఈ కార్యక్రమానికి ప్రొద్దుటూరు సాహిత్య ప్రేమికులు ప్రజలు అందరూ పాల్గొనాలని రావి శాస్త్రి శత జయంతి కమిటి పిలునిచ్చారు. కార్యక్రమంలో డాక్టర్ శివారెడ్డి, తవ్వాసురేష్, రాజేష్, మురళి, సునిత,వరలక్ష్మి విరసం,పద్మ చైతన్య మహిళా సంఘం, రాయ లసీమ మహిళా శక్తి లక్ష్మీదేవి, దాదాహయత్(రచయిత న్యాయవాది), సూర్య నారాయణ రెడ్డి, పవన్(జన విజ్ఞాన వేదిక సభ్యులు,అధ్యాపకుడు దస్తగిరి, తెలుగు రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దారు నిర్లక్ష్య వైఖరికి ధర్నా

కేవి.పల్లె, నవంబరు 25 ప్రభాతవార్తః

స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట శుక్రవారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తహశీల్దారు మహమ్మద్ అజా రుద్దీన్ నిర్లక్ష్య వైఖరికి వ్యతిరేకంగా ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల పట్ల వివక్ష చూపుతున్నారని కార్యాలయానికి వస్తే స్పందించడం లేదని ఆరోపించారు. ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహిం చాల్సిందిగా గత మూడు నెలలుగా కోరుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కార్యక్రమంలో దళిత ప్రజా సంఘ నాయకులు శేషాద్రి, ముల్లంగి చంద్రయ్య, మల్లికార్జున, ఆంజినేయులు, సుధాకర్ పాల్గొన్నారు.

మార్కెట్ యార్డుకు మంచి పేరు తీసుకురావాలి

కడప ఏడురోడ్లు, నవంబరు 25, ప్రభాతవార్త:

నగరంలోని హోమియోపతి కాలేజీ వద్ద ఉన్న ఏఎస్ఆర్ నగర్‌లో 48వ డివిజన్ ప్రముఖులు సంఘ సేవకులు కేజీఎన్ షేక్ మహబూబ్ బాసా ఆధ్వర్యంలో మార్కెట్ యార్డు నూతన ఛైర్మన్‌గా ఎంపికన సందర్భంగా బంగారు గంగా దేవి, 48వ డివిజన్ వైసీపీ ఇన్‌ఛార్జి బంగారు నాగయ్య యాదవ్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేజీఎన్ మహబూబ్‌బాషా మాట్లాడుతూ మార్కెట్ యార్డును ఉన్న

మృతి చెందిన హెడ్‌కానిస్టేబుల్ కుటుంబానికి ఆర్థిక చేయూత

– తోటి బ్యాచ్ స్నేహితులు మానవత్వంతో స్పందించి ఆదుకోవడం అభినందనీయం – జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, నవంబరు 25, ప్రభాతవార్త:

2003 బ్యాచ్‌కు చెందిన హెడ్ కానిస్టేబుల్ కె.కొండయ్య సిద్దవటంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత హెడ్ కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకునేందుకు 2003 బ్యాచ్‌లో ఎంపికై విజయనగరం పోలీసు ట్రైనింగ్ కాలేజీలో శిక్షణ పూర్తి చేసిన కడప, చిత్తూరు, ప్రకాశం, కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాదు, మెదక్, మహబూబ్‌నగర్ జిల్లాలకు చెందిన సివిల్ కానిస్టేబుళ్లు తమ వంతు సాయంగా రూ.1.82లక్షలు నగదు సేకరించి స్నేమితుల ద్వారా పోగు చేసిన మొత్తం నగదును కొండయ్య ఇద్దరు పిల్లల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్‌గా బ్యాంకులో వేయాలని నిర్ణయించారు. బ్యాంక్ ఎఫ్‌డీ బాండ్లను జిల్లా ఎస్పీ కేకే ఎన్ అన్బురాజన్ చేతుల మీదుగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో బాధిత కానిస్టేబుల్ సతీమణికి సుభాషిణికి అందజేశారు. తోటి బ్యాచ్ స్నేహితులు మానవత్వంతో స్పందించి కుటుంబాన్ని ఆదుకోవడం అభినందనీయమన్నారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించే హెడ్ కానిస్టేబుల్ మరణించడం బాధాకరమన్నారు. కుటుంబానికి పోలీసు శాఖ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదపు ఎస్పీ (అడ్మిన్) తుషార్ డూడి, వీఎన్.పల్లి ఎస్సై రాజా రమేష్, హెడ్ కానిస్టేబుళ్లు మహబూబ్ బాసా (హెచ్‌సీ 1223), సుబ్బరాయుడు (హెచ్‌సీ 719) పాల్గొన్నారు.

వైద్య సేవలు సక్రమంగా అందజేయాలి

దువ్వూరు, నవంబరు 25, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత ప్రజలకు దువ్వూరు పీహెచ్‌సీ ద్వారా వైద్య సేవలు సక్రమంగా అందజేయాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.నాగరాజు అన్నారు. శుక్రవారం పెద్దజొన్నవరం, నీలాపురంలోని ఆరోగ్య ఉప కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య సిబ్బందితో ఆయన మాట్లాడుతూ ఈనెల 28న గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నేషనల్ హెల్త్ మిషన్ ఆరోగ్య కేంద్రం నుంచి దువ్వూరు మండలంలో పర్యటిస్తున్నారని అందరూ జాగ్రత్తగా ఉండాలన్నారు. ఈ బృందం వైద్య సేవలు ఎలా అందుతున్నాయి. గర్భవతులు, పిల్లలకు ఎటువంటి సేవలు అందుతున్నాయని పరిశీలిస్తారన్నారు. అనంతరం సిబ్బందితో మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పరిసరాల పరిశుభ్రత, కుష్టు వ్యాధి సర్వే వ్యాధి నిరోధక టీకాలు, తల్లికి, బిడ్డకు ఇచ్చే సేవలు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివిధ రికార్డులు పరిశీలించారు.కార్యక్రమంలో వైద్యాధికారి డా.సమీరా, వైద్య సిబ్బంది శివరామయ్య, మురళీధర్‌మూర్తి, పార్వతి, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

దువ్వూరు, నవంబరు 25, ప్రభాతవార్త:

మండల పరిధిలోని జిల్లెళ్ల గ్రామ సమీపాన కడప-కర్నూలు జాతీయ రహదారిపై గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మద్యల కొండయ్య (31) అనే వ్యక్తి మృతి చెందాడు. వివరాలిలా ఉన్నాయి. నంద్యాల జిల్లా చాగలమర్రి మండలం శెట్టిపల్లెకు చెందిన కొండయ్య తన వ్యక్తిగత పని నిమిత్తం కడపకువెళ్లి పని ముగించుకొని గురువారం రాత్రి మోటారు సైకిళ్‌పై వెళ్తూ జిల్లెళ్ల గ్రామ సమీపాన రోడ్డు పక్కన నిలబడి ఉన్న బొలెరో వాహనాన్ని ఢీకొన్నాడు. దీంతో కొండయ్యకు బలమైన గాయాలు కావడంతో 108 వాహనంలో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. ఇతనికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారని బంధువులు తెలిపారు. తండ్రి కడపలో ప్రైవేటు కంపెనీలో పని చేస్తుండగా అతన్ని చూసి తిరిగి శెట్టిపల్లెకు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాఘవేంద్రరెడ్డి తెలిపారు.

ఐదుగురు జూదరులు అరెస్ట్

మండల పరిధిలోని చింతకుంట గ్రామ పంచాయతీలోని అంబేద్కర్ నగర్ వద్ద జూదం ఆడుతున్న 5 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.1200 నగదు స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

పులివెందుల, నవంబరు 25, ప్రభాతవార్త :

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని స్త్రీ వ్యాధుల నిపుణురాలు లక్ష్మిప్రియ అన్నారు. పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థినులకు శుక్రవారం ఆరోగ్యం–వ్యక్తిగత సమస్యలు– పరిష్కారమార్గం అనే అంశంపై ఆమె అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థినులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఉజ్వల భవిష్యత్తుకి బాటలు వేసుకోగలరని తెలిపారు. నెలసరి సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. కళాశాల పీఆర్వో బాలనారాయణ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు ఆరోగ్య సమస్యలను తెలుసుకుని వైద్యులను సంప్రదించాలని తెలిపారు. స్నేహిత అమృతహస్తం సేవా సంస్థ అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ ప్రతి రోజు 5లీటర్ల నీరు తాగడం తప్పనిసరి చేసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ సుధీర, అధ్యాపకులు యశోధ, ప్రవల్లిక, రెడ్డెమ్మ, సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూలో ఓరిఎంటేషన్ ప్రోగ్రాం

పులివెందుల రూరల్, నవంబరు 25, ప్రభాతవార్త :

పులివెందులలోని జేఎన్‌టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులు, తల్లిదండ్రులకు ఓరిఎంటేషన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.ఎస్.ఎస్.రాజు మాట్లాడుతూ ఈ కళాశాల 2013లో స్వయం ప్రతిపత్తి హోదా కలిగిన కాలేజిగా గుర్తింపు పొందిందన్నారు. ఇక్కడ ఉన్న అధ్యాపకులు, సౌకర్యాల గురించి ఆయన వివరించారు. విద్యార్థి యొక్క మనసులో సొంతం అనే భావన ఓరిఎంటేషన్ ద్వారా కలుగుతుందన్నారు. ఇది వారిని విశ్వవిద్యాలయ సంఘంలో భాగమని భావించేలా చేస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపల్ రమణారెడ్డి మాట్లాడుతూ ఆర్20 రెగ్యులేషన్స్ సిలబస్, కళాశాల క్రమశిక్షణ, ఇంజినీరింగ్ విద్యపై అవగాహన కల్పించారు. విద్యార్థులు, తల్లిదండ్రుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నాటు సారా స్థావరాలపై నిఘా పెట్టండి

–ఎక్సైజ్ శాఖ అడిషనల్ ఎస్పీ డా.ఆర్.బి.రాజ్‌కమల్

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 25 ప్రభాతవార్త

నాటు సారా స్థావరాలపై నిఘా పెట్టాలని అన్నమయ్య జిల్లా ఎక్సైజ్ శాఖ అడిషనల్ ఎస్పీ డా.ఆర్.బి.రాజ్‌కమల్ పేర్కొన్నారు. శుక్రవారం లక్కిరెడ్డిపల్లె ఎక్సైజ్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో ఏఎస్పీ మాట్లాడుతూ ఎక్సైజ్ శాఖ నిద్దరమత్తు వదిలి నాటు సారా స్థావరాలపై నిఘాలు పెట్టి వాటిని అరికట్టాలన్నారు. అలాగే ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమంగా తరలిస్తున్నారని వాటిపైన ప్రత్యేక దృష్టి సారించి కేసును నమోదు చేయాలన్నారు. నాటు సారా అక్రమంగా తరలిస్తు దొరికిన వాహనాలను ఆయన సీజ్‌చేసి కేసులు బనాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సిఐ విన్నీలత, ఎస్సై కిషోర్‌కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలు మానవత విలువులతో బ్రతకాలి

రాయచోటి టౌన్.నవంబర్ 25 ప్రభాతవార్త

ప్రజలు మానవతా విలువులతో బ్రతకాలని రాయచోటి మానవతా శాఖ సంస్థ చైర్మన్ శివగంగిరెడ్డి, ప్రభుత్వ ఉపాధ్యాయులు బయారెడ్డి, రాయచోటి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలనందు శుక్రవారం మానవత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు నైతిక విలువులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో మానవతా విలువలు కలిగి ఉండాలన్నారు. ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందజేయాలన్న సదుద్దేశంతోనే రిటైర్డ్ లెక్చరర్ రామచంద్రారెడ్డి మానవతా స్వచ్ఛంద సంస్థను ఏర్పాటు చేశారన్నారు. అందరి సహకారంతో ఆపదలో ఉన్నవారికి పలు రకాల సేవలు అందజేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో పాటు ఇతరులను గౌరవించాలన్నారు. ఆపదలో ఉన్నవారిపై సానుభూతి చూపించి సహాయం చేయాలన్నారు. ఇష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. విద్యకు ఏ ధనము సాటిరాదన్నారు. పాఠశాల నందు ఉత్తమ విద్యార్థులు ప్రథమ, ద్వితియ, తృతియ స్థానాలలో నిలిచిన విద్యార్థులు జస్వితాంజలి, సోనియా, వర్షితకు మానవతా సర్టిఫికేట్‌లతో పాటు నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవతా మాజీ అధ్యక్షుడు గుండ్లపల్లి వెంకటేసు, జిల్లా సెక్రటరీ వెంట్రామిరెడ్డి, జిల్లా కమిటి సబ్యులు ఆనంద్‌రెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు బిఎ నాగయ్య, సుబ్బారెడ్డి, అబ్దుల్ కలాం, యువకెరటం ట్రస్ట్ డైరెక్టర్ వినయ్‌కుమార్, పాఠశాల ఉపాధ్యాయురాలు ఫాతియా, రాణిసుశీల, తరుణ, సావిత్రి, కళావతి, పల్లవి, పాఠశాల సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

నాడు నేడు నిధులతో పాఠశాలలు అభివృద్ధి జరగాలి

చిట్వేలి, నవంబరు 25 ప్రభాతవార్త

నాడు – నేడు నిధులతో పాఠశాలల్లో అభివృద్ధి జరగాలని మండల విద్యాశాఖ అధికారి మహేశ్వరరావు పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం మండల అభివృద్ధి సభా ప్రాంగణంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటి సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ పాఠశాలల్లో ప్రధానంగా మౌళిక వసతులను, ఆధునిక పరిజ్ఞానాన్ని పెంపొందించే పరికరాలను సమకూర్చి పిల్లల ఆధునిక విద్యకు ప్రాధాన్యత ఇవ్వాలని ఇందులో పాఠశాల కమిటి సభ్యులు ప్రధానపాత్ర పోషించి పాఠశాల అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ బడుల రూపురేఖలను మార్చేందుకు ప్రభుత్వం కల్పించిన నాడు – నేడు నిధులు ఒక చక్కని అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్ జగదీష్, ప్రధానోపాధ్యాయులు, పాఠశాల కమిటి సభ్యులు పాల్గొన్నారు.

రాజంపేటలో అధ్వాన్న రోడ్లపై వరినాట్లతో బిజెపి నిరసన

రాజంపేట అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త

రాజంపేట పట్టణం మున్సిపాలిటిలో విస్తరిస్తోన్న కొత్త ప్రాంతాల్లో రోడ్లు అధ్వాన్నంగా ఉన్నాయని బిజెపి అసెంబ్లీ ఇన్‌ఛార్జి పోతుగుంట రమేష్‌నాయుడు ధ్వజమెత్తారు. రోడ్ల పరిస్థితిపై వినూత్నంగా నిరసన వ్యక్తం చేశారు. బురద రోడ్లలో వరినాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. ఇకనైనా మున్సిపల్ అధికారులు రాజు హైస్కూల్ వెనుక రోడ్డును పరిశీలించి అభివృద్ధి చేయాలని వారు కోరారు. ఇక్కడే కాకుండా పలు వీధుల్లో ఇదే పరిస్థితి నెలకొందని పేర్కొన్నారు.కార్యక్రమంలో బిజెపి నేతలు పట్టుపోగుల ఆదినారాయణ, జికె నాగరాజు, సుభద్ర, సుజాత, శ్రీనివాసులు, సునీత, తదితరులు పాల్గొన్నారు.

అండర్ -17 వాలీబాల్ జట్టులో పోరుమామిళ్ళ వాసి శేషం సూర్య ఎంపిక

పోరుమామిళ్ళ రూరల్, నవంబర్ 25ప్రభాతవార్త:

కడప మున్సిపల్ గ్రౌండ్‌లో శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి అండర్–17 వాలీబాల్ ఎంపిక పోటీల్లో పోరుమామిళ్ళ గిరినగర్ కాలనీకి చెందిన శేషం సూర్య ఎంపికయ్యాడు. ఇతను పోరుమామిళ్ళ వెంకటేశ్వర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. త్వరలో జరిగే రాష్ట్ర ఎంపికలలో కడప జిల్లా జట్టు నుండి ఆడనున్నాడని శేషం సూర్య కోచ్‌లు చంటి, అనిల్‌లు తెలిపారు. శేషం సూర్య ఎంపిక పట్ల కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

సచివాలయ సిబ్బంది బాధ్యతో పనిచేయాలి

లక్కిరెడ్డిపల్లె.నవంబర్ 25 ప్రభాతవార్త

వార్డు సచివాలయ సి బ్బంది బాధ్యతతో పనిచేయా లని డిసిడివో మల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని దిన్నెపాడు అనం తపురం లక్కిరెడ్డిపల్లె వార్డు సచివాలయాలను ఆయన శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందేటట్లు చూడలన్నారు. ఆయుష్మా న్ భారత్ కార్డు సర్వే వాలంటీర్ ద్వారా చేయించాలన్నారు. ప్రతి ఒక్కరు సచివాలయం అందుబాటులో ఉండి ప్రజలకు సేవలు అందించాలన్నారు.కార్ యక్రమంలో ఎంపిడివో వెంకటరమణారెడ్డి, పట్నాయక్, పంచాయతీ కార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేలా చూస్తాం

డిప్యూటీ డిఈవో రాజగోపాల్ రెడ్డి

బ్రహ్మంగారి మఠం, నవంబరు 25 ప్రభాతవార్త :

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిన జగనన్న గోరుముద్దలో భాగంగా కొత్త మెనూ ద్వారా విద్యార్థులకు సమస్యలు రాకుండా చూస్తామని డిప్యూటీ డిఈవో రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నందు విద్యార్థులకు కొత్త మెనూతో మధ్యాహ్న భోజనంలో సాంబారు బాత్ అందించడం జరిగిందని, ఆ మెనూ నచ్చకపోవడంతో కొంత మంది విద్యార్థులు ఆశ్రమ బాట పట్టడం జరిగింది. దీని పైన శుక్రవారం డిప్యూటీ డిఈవో రాజగోపాల్ రెడ్డి విద్యార్థులతో, వంట ఏజెన్సీలతో, ఉపాధ్యాయులతో సమావేశమై అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు పాఠశాల సమయంలో బయటికి వెళ్ళడం ద్వారా ఏవైనా సమస్యలు తలెత్తితే పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది బాధ్యత వహించవలసి ఉంటుందన్నారు. సాంబారు బాత్ మొదటి సారి చేయడం ద్వారా నాణ్యత లోపించడంతో విద్యార్థులకు నచ్చకపోవడమే కారణం తప్పితే మరే ఇతర కారణం లేదని, ఇకపై విద్యార్థులకు భోజన సమస్య తలెత్తకుండా చూస్తామన్నారు. అనంతరం విద్యార్థులను విచారించి జరిగిన వాస్తవాలకు సంబంధించిన నివేదికను అధికారులకు అందించి తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట మండల విద్యా శాఖ అధికారి పుల్లయ్య, ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని జయప్రదం చేయాలి

– ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి

బద్వేలు అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త :

పట్టణంలోని నెల్లూరు రోడ్‌లో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో నేడు శనివారం వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీవారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, జరగబోవు కళ్యాణ మహోత్సవంలో బద్వేలు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆలయ ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి మరియు కమిటీ సభ్యులు తెలియజేశారు. శుక్రవారం స్థానిక దేవాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ట్రస్ట్ బోర్డు ఛైర్మెన్ బాదిరెడ్డి వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ మహా విష్ణువుకు ప్రీతికరమైన మార్గశిర మాసంలో మొదటి శనివారం శ్రీవారి కళ్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించడం జరుగుతుందని, భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు. కళ్యాణోత్సవాన్ని తిలకించేందుకు వచ్చే భక్తులకు ప్రత్యేక అన్న ప్రసాదాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్వామివారి కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలందరి సేవలు మరువలేనివని వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

అనాథ వృద్ధులకు చేయూత అభినందనీయం

– మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్

బద్వేలు అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త :

అనేక కారణాలతో ఆదరణ కోల్పోయి నిరాశ్రయుల ఆశ్రమాన్ని ఆశ్రయించిన అనాథ వృద్ధులకు చేయూతనివ్వడం ఎంతో అభినందనీయం అని మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం వార్త విలేకరి వల్లంకొండు వెంకట రమణ, సతీమణి ధనలక్ష్మీ కుమారుడు వెంకట రాఘవేంద్ర జన్మ దినోత్సవం పురస్కరించుకొని తెలుగు గంగ కాలనీలో ఉండే ఆనంద నిలయం నిరాశ్రయుల ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు రుచికరమైన భోజనం, పండ్లు వితరణ కార్యక్రమాన్ని మార్కెట్ యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ప్రముఖ వ్యాపారవేత్త పబ్బతి సత్యనారాయణ చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ నేటి సమాజంలో పుట్టినరోజు లాంటి శుభకార్యాలను ఎంతో ఆడంబరంగా జరుపుకునే తరుణంలో అనాథ వృద్ధుల మధ్య పుట్టిన రోజు జరుపుకొని వారికి భోజనం ఏర్పాటు చేయడం ఎంతో గర్వించదగ్గ విషయం అన్నారు. సేవా కార్యక్రమాలకు మారుపేరుగా పట్టణంలో ఎక్కడ ఏ సమస్య ఎదురైనా వారికి వారి వంతు సహాయం చేయడమే కాకుండా పలువురితో కలిసి ఆపదలో ఉన్నవారికి చేయూతనిచ్చే లక్ష్యంతో కృషి చేయడం సంతోషకరం అని వారు వల్లంకొండు వెంకట రాఘవేంద్రకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ మేనేజర్ పిడతల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగ వివక్షతకు స్వస్తి చెబుదాం : ఎంపిపి మేడా

నందలూరు, నవంబరు 25 ప్రభాతవార్త

నందలూరు మండల పరిషత్ భవన సముదాయాల నందు శుక్రవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న లింగ వివక్షత కు స్వస్తి చెబుతామనే కార్య క్రమం ఎపిఎం వసుంధర ఆధ్వర్యంలో డ్వాక్రా సంఘాల మహిళలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డి, తహశిల్దారు ఉదయ్‌శంక ర్‌రాజులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ లింగ వివక్ష అనే పురాతనమైన ఆలోచన. నిరక్షరాస్యుల్లో ఎక్కువగా కనిపిస్తుందని, నేటి మహిళలు అనేక రంగాల్లో అభివృద్ధిని సాధించి పురుషులకు సమానంగా ఎదుగుతున్నారు. ప్రభుత్వం కూడ వారికి ఎన్నో ప్రోత్సాహక పథకాలను ప్రవేశపెట్టి ఆదుకొని విజయవంతంగా ముందుకు సాగిస్తున్నారని ఈనాటి చదువుకున్న మేధావులు లింగ వివక్షతకు స్వస్తి పలకాలని ముందుకు రావడం హర్షణీయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ శంకర్‌నాయక్, డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దోమల నివారణతోనే విషజ్వరాల నియంత్రణ

వైద్యాధికారిని సృజన

నందలూరు, నవంబరు 25 ప్రభాతవార్త

మండల పరిధిలోని నందలూరు ఉర్దూ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల, వాటి నివారణ పద్ధతులపై అవగాహన కార్యక్రమాన్ని మండల వైద్యాధికారిని డాక్టర్ సృజన ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, బోదకాలు తదితర వ్యాధులు దోమల ద్వారా వ్యాప్తి చెందుతాయని, కావున దోమల గుడ్లు పెట్టే ప్రాంతాల్లో, నీరు నిల్వ ఉన్న మురికిగుంటలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, వాడని రోళ్లు, ఖాళీ నీటిసీసాలు తదితర వాటిల్లో వర్షపునీరు నిలవకుండా చేయడం వల్ల దోమలు వృద్ధిని అరికట్టవచ్చునని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి, మలేరియా సబ్‌యూనిట్ అధికారి సుబ్బరాయుడు, సిహెచ్ఒ వెంకటనారాయణ, నందలూరు హెల్త్ అసిస్టెంట్ లక్ష్మయ్య, ఎంఎల్‌హెచ్‌పి ఆరిఫ్, ఉర్దూ పాఠశాల ఉపాధ్యాయులు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

– గడప గడప కార్యక్రమంలో ఎమ్మెల్యే డా॥ సుధ

బద్వేలు అర్బన్, నవంబరు 25 ప్రభాతవార్త :

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసాను మహా నేత దివంగత ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ఆశయ సాధనే లక్ష్యంగా ఆయన తనయుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలుచేస్తూ ప్రజల ఆదరాభిమానాలు పొందుతున్నారని ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ సింగసాని గురుమోహన్, ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని 35వ వార్డు కోట వీధి, మంగలవీధిలలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం కౌన్సిలర్ బజ్జం రాజేశ్వరి, ఇన్‌ఛార్జ్ బిజ్జం రమణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే డా॥ సుధ, అడా ఛైర్మెన్ గురుమోహన్ ఏపీ సివిల్ సప్లయ్స్ కార్పోరేషన్ డైరెక్టర్ గుర్రంపాటి సుందరరామి రెడ్డిలు మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ప్రతి గడప వద్దకే ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కల్లూరు కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ ఛైర్మెన్లు గోపాలస్వామి, సాయి కృష్ణ, వైసీపీ సీనియర్ నాయకులు సింగసాని శివయ్య, జిఎన్ గోల్డ్ ప్యాలెస్ అధినేత గానుగపెంట రమేష్ బాబు, 34వ వార్డు ఇన్‌ఛార్జ్ అనిల్ కుమార్ రాజు, 1వ వార్డు ఇన్‌ఛార్జ్ ఆవుల శ్రీనివాసులు, షరీఫ్, కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ హసాన్, 1వ వార్డు కౌన్సిలర్ ఆవుల శివ కుమారి, 8వ వార్డు ఇన్‌ఛార్జ్ బోయలకుంట్ల ఖాజావలి, దురగల చిన్ని, వాయులేటి సుబ్బరాయుడు, ఆవుల చిన్ని, ఆవుల వెంకటసుబ్బయ్య, తుడిమెళ్ళ వెంకటసుబ్బయ్య, మదార్‌సాబ్ బాబుతో పాటు సచివాలయ సిబ్బంది, పలువురు కౌన్సిలర్లు, పలు వార్డుల ఇన్‌ఛార్జ్‌లు, అధికారులు పాల్గొన్నారు.

కేజీబీవీలో నాడు నేడు పనులు పరిశీలన

గాలివీడు.నవంబర్ 25 ప్రభాతవార్త

విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వైస్ ఎంపిపి యదుబూషణ్‌రెడ్డి శుక్రవారం గాలివీడు కస్తూర్బాగాంధీ విద్యాలయంను సందర్శించారు. విద్యాలయానికి చేరకున్న ఆయన గదులు, మరుగుదొడ్లు, మూత్రశాలలను నాడు నేడు పనులును పరిశీలించారు. విద్యార్థినుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వారితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యనభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థినిల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇన్‌